ఈనాడు చిత్తూరు

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు

మూషిక వాహన.. సకల జన సమ్మోహన!



11లో

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక బ్రహ్మోత్సవాల సందర్భంగా మూషిక వాహనంపై ఊరేగుతున్న గణపయ్య



నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి విజయం సాధించడంతో చిత్తూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి అమర్‌నాథరెడ్డి.

నంద్యాల విజయం.. శ్రేణుల్లో నూతనోత్సాహం 3లో

నీరు-ప్రగతి

ఏదీ పురోగతి

* పనులపై జీఎస్టీ ప్రభావం
* పన్నుశాతంపై లేని స్పష్టత
* టెండర్లు పూర్తయినా ఒప్పంద దశలో జాప్యం

చిత్తూరు

వస్తుసేవల పన్ను(జీఎస్టీ) అభివృద్ధి పనులపైనా ప్రభావం చూపుతోంది. జిల్లాలో జరుగుతున్న నీరు-ప్రగతి పనులపై జీఎస్టీ శాతం ఎంత ఉంటుందోనన్న సందేహంలో గుత్తేదారులున్నారు. పనులు చేస్తే బిల్లుల మంజూరు సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయనే ఆందోళన వారిలో నెలకొంది. దీనిపై అధికారులకూ స్పష్టత లేకపోవడంతో సమస్య జఠిలంగా తయారైంది. జిల్లాలో ఈ ఏడాది ఆన్‌లైన్ టెండరు (రూ.10లక్షలకు పైబడిన) పనులు 693 మంజూరైతే.. ఇప్పటి వరకు 309 పనులకు ఒప్పందం(అగ్రిమెంటు) పూర్తయ్యింది. అవి కూడా మందకొడిగా సాగుతూ.. పూర్తి కాలేదు. టెండరు పనులకు అదనపు పన్ను చెల్లించాల్సి వస్తోందన్న ఆందోళనలో గుత్తేదారులు ఉన్నారు.

రాష్ట్రంలో ఏ జిల్లాకు మంజూరు కాని పనులు చిత్తూరుకు కేటాయించారు. భారీ ఎత్తున రూ.590 కోట్లతో 5474 పనులు మంజూరయ్యాయి. వీటిలో 693 పనులు రూ.10లక్షల అంచనా వ్యయం కంటే ఎక్కువ కావడంతో ఆన్‌లైన్ టెండరు ద్వారా చేపడుతున్నారు. మిగిలిన పనులన్నీ స్థానిక జన్మభూమి కమిటీలకు, సాగునీటి సంఘాలకు నామినేషన్ పద్ధతిన కేటాయించారు. దేశవ్యాప్తంగా జులై నుంచి అమలవుతున్న జీఎస్టీ జిల్లాలోని నీరు ప్రగతి పనులకు ఆటంకంగా మారింది. నామినేషన్, టెండరు.. ఇలా ఏ పనిచేసినా, బిల్లుల మంజూరులో కచ్చితంగా వర్తిస్తుంది. కానీ ఎంతశాతం వర్తిస్తుందనేది అంశంపై స్పష్టత లేదు. అధికారులకు కూడా ఎలాంటి విధివిధానాలు అందలేదు. గతేడాది జరిగిన ఒప్పందాలకు కొన్ని పనులు పూర్తిచేయగా, ఈ ఏడాది ఒప్పందం జరిగిన పెద్ద పనుల్లో (రూ.10లక్షలు పైబడి) సగం కూడా ప్రారంభం కాలేదు. జిల్లాకు 693 టెండరు పనులు మంజూరైతే.. వాటిలో సగం కూడా ఒప్పందాలు కాలేదు. అయిన పనులు కూడా నెమ్మదిగా జరుగుతున్నాయి. వీటితో పాటు ప్రారంభానికి నోచుకోని పనులపై ... మిగతా 7లో



వివరాలు ఇవే...

మంజూరైన పనులు	=	5474(విలువ రూ.590కోట్లు)
నామినేషన్ పనులు(రూ.10 లక్షల లోపు)	=	4781
ఆన్‌లైన్ టెండర్ పనులు(రూ.10 లక్షల పైన)	=	693
టెండరు పిలిచిన పనులు	=	548
అగ్రిమెంటు పూర్తయిన పనులు	=	309
పురోగతిలో ఉన్న పనులు(అన్ని రకాలు)	=	3512





ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు, డాక్టర్ వీఆర్ రాసాని, డాక్టర్ మస్తానమ్మ

సాహితీవేత్తలకు 'మాతృభాషా సేవా పురస్కారం'

* జిల్లా నుంచి గార్లపాటి, రాసాని, మస్తానమ్మ ఎంపిక
* నేడు ముఖ్యమంత్రి చేతులమీదుగా స్వీకరణ

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన ప్రముఖ తెలుగు సాహితీ వేత్తలు, ఆచార్యులు, రచయితలైన ముగ్గురు ప్రతిష్ఠాత్మక 'మాతృభాషా సేవా పురస్కారానికి' ఎంపికయ్యారు. గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేసే మాతృభాషా సేవా పురస్కారాలను జిల్లా నుంచి ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు, డాక్టర్ రాసాని వెంకట్రామయ్య, డాక్టర్ మస్తానమ్మ అందుకోనున్నారు. ఈ మేరకు ఏపీ రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ ... మిగతా 7లో

ఆహారంలో బల్లి

27 మందికి అస్వస్థత 2లో



తెలుగు అకాడమి సేవలు లేమి! 3లో



భాషకు సౌరభం.. జాతికి గౌరవం 8లో



ఎరువుల విక్రయంలో..

అక్రమాలకు చెక్



* 1 నుంచి ఈ-పోస్ ద్వారా పంపిణీ
* అన్నదాతలకు ప్రయోజనం

ఎరువుల పంపిణీలో అక్రమాలు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అర్హులైన రైతులకు పారదర్శకంగా ఎరువులు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం డీబీటీ(డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతి అమలుకు చర్యలు చేపట్టింది. రాయితీ సొమ్ము దుర్వినియోగం కాకుండా భూమినిబట్టి ఎరువుల పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. అక్కడ విజయవంతం కావడంతో జిల్లాలో ఈ విధానానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే పులిచెర్ల, నారాయణవనం, బీఎన్‌కండ్రిగ తదితర మండలాల్లోని 90 దుకాణాల్లో డీబీటీ విధానం ప్రారంభమైంది. సెప్టెంబరు 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఈ-పోస్ విధానంలో ఆధార్ ఆధారంగా ఎరువుల పంపిణీకి జిల్లా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టనుంది.

- న్యూస్‌టుడే, చిత్తూరు(వ్యవసాయం)

జిల్లాలో ఏటా సుమారు 3 లక్షల హెక్టార్లలో రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. వీటితోపాటు ఉద్యాన పంటలు 1.25 లక్షల హెక్టార్లు, మల్బరీ 26 వేల ఎకరాల్లో సాగవుతోంది. ఖరీఫ్, రబీ సీజన్లకుగాను సుమారు 1.20 లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయని వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో యూరియా 55,200 మెట్రిక్ టన్నులు, డీఏపీ 15,250 టన్నులు, ఎస్ఎస్‌పీ 7,200 టన్నులు, ఎంవోపీ 9,500 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 45,500 టన్నులు వినియోగిస్తున్నారు. జిల్లాలోని పడమటి ప్రాంత మండలాల్లో ఎక్కువగా ఉద్యాన పంటలు.. తూర్పు ప్రాంత మండలాల్లో వరి విస్తారంగా సాగవుతోంది. దాంతో రైతులు పెద్దఎత్తున రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. మార్కెట్లో డిమాండును గుర్తించి వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనుంచి ఇలా జరగకుండా ఉండేందుకు ... మిగతా 7లో

జ్వరాలతో వణుకుతున్న కూర్నిపల్లె

- ☛ గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం
- ☛ వారం రోజులుగా 30 మందికి జ్వరాలు
- ☛ పట్టించుకోని అధికార యంత్రాంగం

గంగవరం, న్యూస్‌టుడే: గంగవరం మండలం కూర్నిపల్లెలో ఒకేసారి దాదాపు 30 మందికి జ్వరాలు సోకడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. గత వారం రోజులుగా వీరు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఏడుగురికి టైఫాయిడ్ సోకినట్లు నిర్ధారణ అయిందని చెబుతున్నారు. తొలుత ఇద్దరితో ప్రారంభమైన జ్వరాలు వారంలో 30 మందికి వ్యాపించాయి. గత నెల రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలు, వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నట్లు భావిస్తున్నారు. గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం, తాగునీరు కలుషితం కావటం మరికొన్ని కారణాలుగా చెబుతున్నారు. కూర్నిపల్లెలో దాదాపు 50 కుటుంబాలు నివసిస్తూండగా 30 మందికి జ్వరాలు సోకడం ఆందోళన కలిగిస్తోంది. గత వారం రోజులుగా పలమనేరు, గంగవరం మండలాల పరిధిలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వీరు చికిత్స పొందుతున్నారు. అయినా జ్వరాల తీవ్రత ఏ మాత్రం తగ్గటం లేదు.



వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్న జె.శాంతమ్మ



వీధుల్లో నిలిచిన మురుగు నీరు

చెప్పినా పట్టించుకోలేదు

వారం రోజులుగా గ్రామంలో జ్వరాలు ప్రబలుతున్నాయి. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు. జ్వరాలు ఒకరి నుంచి మరొకరికి సోకుతున్నాయి. దీంతో ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురు జ్వరాలతో బాధపడుతున్నారు. వీరిని ఆసుపత్రికి తీసుకెళ్లే దిక్కు కూడా లేదు. ఇలాంటి దయనీయ పరిస్థితిలో ఉన్నా అధికారులు పట్టించుకోకపోవటం బాధాకరం. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స సంతృప్తికరంగా లేదు. వారు అందించే మందులు ఏ మాత్రం పని చేయడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే జ్వరాల బాధితులను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

- పాండు, గ్రామస్థుడు, కూర్నిపల్లె, గంగవరం



ఆరు రోజులుగా బాధపడుతున్న 3వ తరగతి విద్యార్థిని సి.కిరణ్మయి



అయిదు రోజులుగా బాధపడుతున్న 4వ తరగతి విద్యార్థి జగదీశ్వర్

మా దృష్టికి రాలేదు

జ్వరాలు ప్రబలుతున్న విషయం మా దృష్టికి రాలేదు. కారణాలను తెలుసుకుని నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై వెంటనే స్పందిస్తాం. ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయించిన ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించేలా చూస్తాం. పరిస్థితిని బట్టి గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

- విజయగౌరి, డీఎంఅండ్‌హెచ్‌వో, చిత్తూరు



అంతర్జాల మట్కా ముఠా సభ్యులను చూపుతున్న డీఎస్పీ కె.చౌడేశ్వరి

అంతర్జాలంలో మట్కా జూదం

- ☛ 49 మందిని అరెస్టు చేసిన పోలీసులు
- ☛ 14 రాష్ట్రాల ప్రజలు సభ్యులుగా ఉన్నట్లు గుర్తింపు

మదనపల్లె(నేరవార్తలు), న్యూస్‌టుడే : అంతర్జాలం ద్వారా మట్కా ఆడుతున్న 49 మందిని అరెస్టు చేసినట్లు మదనపల్లె డీఎస్పీ కె.చౌడేశ్వరి తెలిపారు. సోమవారం స్థానిక ఒకటోపట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. 'పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో జూదం ఆడుతున్నట్లు ఒకటోపట్టణ సీఐ నిరంజన్‌కుమార్‌కు సమాచారం వచ్చింది. ఆయన జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పది రోజులుగా ఎస్సైలు సుకుమార్, దస్తగిరి, గంగిరెడ్డి పాటు సిబ్బందితో కలసి నిఘా పెట్టారు. అంతర్జాలం మట్కా నిర్వాహకుల గుట్టును రట్టు చేశారు. ఒరిస్సాకు చెందిన కపిల్ సత్తా మట్కా పేరుతో గూగుల్‌లో వెబ్‌సైట్ తెరిచారు. జూదం సైట్‌ను ఓపెన్ చేసి అందులో లాగిన్ అయిన తర్వాత వ్యక్తిగత సమాచారం నమోదు చేసుకుని కొంత మంది మట్కా ఆడుతున్నట్లు నిర్ధారించారు. విచారణలో దేశంలోని 14 రాష్ట్రాలకు చెందిన ప్రజలు మట్కా జూదం ఆడుతున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు 10,416 మంది మట్కా జూదం ఆడేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు 399 మంది ఉండగా, రాయలసీమ జిల్లాలోనే 300 మందిపైగా ఉన్నారు. చిత్తూరు జిల్లా మదనపల్లెలో అత్యధికంగా 86 మంది అంతర్జాలం ద్వారా మట్కా ఆడుతున్నట్లు తేలింది. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం కపిల్ సత్తా మట్కా వెబ్‌సైట్‌లో నమోదు అయిన వారివి మాత్రమేనని వీరికింద వందల సంఖ్యలో బాధితులు ఉంటారు. అందిన సమాచారం మేరకు విచారణ చేసి ఒకటోపట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 19 మంది, రెండో పట్టణ ఠాణా పరిధిలో 30 మందిని అరెస్టు చేశాం. మట్కా జూదంలో కొంత మంది పోలీసులతో పాటు, వివిధ శాఖల ఉద్యోగులు కూడా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చింది. ఏ ఒక్కర్ని వదిలేది లేదు. ప్రజలను మోసం చేసే అందర్నీ జైలుకు పంపడం జరుగుతుంది. గూగుల్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ప్రజలను మోసం చేస్తున్న కపిల్ సత్తా మట్కా యాప్‌ను రద్దు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. జూదం అడిన వారందరినీ అరెస్టు చేసిన అందర్నీ జైలుకు పంపడం జరుగుతుందని' తెలిపారు.

మోసం చేశాడని వ్యక్తి హత్య

ఇద్దరు నిందితుల అరెస్టు

చౌడేపల్లె, న్యూస్‌టుడే : వ్యాపారంలో మోసం చేశాడని ఓ వ్యక్తిని మరోవ్యక్తి తన స్నేహితుడితో కలిసి హత్యచేసిన సంఘటన వెలుగు చూసింది. పలమనేరు డీఎస్పీ శంకర్ సోమవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో విలేకరులకు చెప్పిన కథనం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని బాబా వీధి అయ్యలవాడకు చెందిన పెమ్మసాని వరుణ్ (24), కడపకు చెందిన శ్రావణ్‌కుమార్ అలియాస్ డెల్సన్ (30) కలసి ఎర్రచందనం వ్యాపారం చేసేవారు. శ్రావణ్‌కుమార్ కొన్నిరోజుల కిందట వరుణ్‌తో సంబంధం లేకుండా సొంతంగా బడా వ్యాపారులతో ఒప్పందం కుదుర్చుకుని నేరుగా వ్యాపారం ప్రారంభించాడు. అంతటితో ఆగక వరుణ్ పేరు చెప్పి ఎర్రచందనం దుంగలను ఎగుమతి చేసేవాడు. దీంతో శ్రావణ్‌కుమార్‌ను అంతమొందించాలని వరుణ్ కడప జిల్లా రైల్వేకోడూరు మండలం అబ్బిరాజువారిపల్లెకు చెందిన తన స్నేహితుడు నాగేశ్వరరాజు (25) అలియాస్ నాగేష్ అలియాస్ నాగూర్‌తో కలసి పథకం పన్నాడు. జూన్ 29న తిరుపతికి విందు భోజనానికి రావాలని శ్రావణ్‌కుమార్‌ను చరవాణి ద్వారా వారు ఆహ్వానించారు. వారి మాటలు నమ్మి అదేరోజు శ్రావణ్‌కుమార్ తిరుపతి చేరుకున్నాడు. ఓ హోటల్‌లో మద్యం తాగి విందు భోజనం చేసిన తరువాత అదేరోజు రాత్రి ముగ్గురూ కలిసి కారులో బయలుదేరారు. సదుం - కలికిరి మార్గంలోని గుండ్లూరువారిపల్లె మట్టి రోడ్డు వద్ద వారిద్దరు అతన్ని రాతితో కొట్టి, కారుతో తొక్కించి హత్య చేశారు. శవాన్ని కలికిరి వెళ్లేమార్గంలో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని కూరపర్తివారిపల్లె బస్టాప్ వద్ద చెట్ల చాటున పడేసి వెళ్లిపోయారు. నిందితులను ఆదివారం సాయంత్రం నాగేశ్వరరాజు అత్తగారి ఊరైన సోమల మండలం మేటిమంద క్రాసువద్ద చౌడేపల్లె సీఐ రవీంద్ర, సదుం ఎస్సై నాగరాజు, సిబ్బంది అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.



నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ, సీఐ, సిబ్బంది

తప్పుడు కులధ్రువపత్రాలు పొందిన వ్యక్తికి జైలుశిక్ష

మదనపల్లె(నేరవార్తలు), న్యూస్‌టుడే : తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో కుమార్తెలకు ఉద్యోగం తీసిచ్చాడని ఓ వ్యక్తికి రెండు సంవత్సరాలు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ మదనపల్లె జూనియర్ సివిల్ జడ్జి జియాఉద్దీన్ సోమవారం తీర్పు చెప్పారు. పీపీ రామకృష్ణ కథనం మేరకు.. మదనపల్లె పట్టణంలోని కురవంకకు చెందిన కె.ఎస్.చక్రవర్తి ప్రైవేటు పాఠశాలలో వ్యాయమ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఓసీ విభాగానికి చెందిన ఆయన ఎస్టీ సామాజిక వ్యక్తిగా రెవెన్యూ అధికారుల నుంచి ధ్రువపత్రాలు పొందాడు. ఇతని ఇద్దరు కుమార్తెలు ఉద్యోగాలు పొందేందుకు ఈ తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు వినియోగించినట్లు 2010 సంవత్సరంలో అప్పటి మదనపల్లె తహసీల్దార్ అమరేంద్రబాబు గుర్తించి ఒకటోపట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కె.ఎస్.చక్రవర్తిపై తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొంది ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈకేసులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో నిందితుడికి రెండు సంవత్సరాలు జైలుశిక్ష, రూ.6వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే మరో మూడు నెలలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నట్లు పీపీ తెలిపారు.

పట్టుగూళ్ల ధరలు	
కనిష్టం	350.00
గరిష్టం	422.10
సగటు	398.59

టమోటా ధరలు	
ఏ.గ్రేడ్	22.00-34.00
బి.గ్రేడ్	10.00-20.00

ఆహారంలో బల్లి!

- ☛ ఆదర్శ గురుకుల పాఠశాలలో 27 మందికి అస్వస్థత
- ☛ సకాలంలో వైద్య సేవలతో తప్పిన పెను ప్రమాదం

రామకుప్పం, న్యూస్‌టుడే: రామకుప్పం మండల పరిధి విజలాపురంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఆదర్శ గురుకుల బాలుర పాఠశాలలో సోమవారం బల్లి పడిన ఆహారం తిన్న 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరికి వెంటనే చికిత్స అందించడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రిన్సిపల్ దామోదర తెలిపిన వివరాల మేరకు.. పాఠశాలలో 220 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉదయం తయారు చేసిన టమోటా బాత్‌లో బల్లి పడింది. విద్యార్థులకు వడ్డించగా ఓ విద్యార్థి చనిపోయిన బల్లిని గుర్తించాడు. దీంతో విద్యార్థులు ఆందోళనతో అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 70 మంది విద్యార్థులు టిఫిన్ తినగా.. 27 మందికి వాంతులు కావడంతో గుర్తించిన ప్రిన్సిపల్ వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. రామకుప్పం నుంచి 108 సిబ్బంది శంకర్, శివలతోపాటు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్, సిబ్బంది పాఠశాలకు చేరుకున్నారు. విజలాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి హరినాథరెడ్డి, సహాయకుడు బాలు తదితరులు కూడా చేరుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు 108 వాహనంలోనే వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందజేశారు. మరికొందరు విద్యార్థులను స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. సర్పంచి మురళీకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వేణుగోపాల్‌గౌడు తదితరులు సహకరించారు. సకాలంలో వైద్యం అందించడంతో ప్రమాదం తప్పిందని వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ 'న్యూస్‌టుడే'కి తెలిపారు. గురుకుల పాఠశాలను అద్దెభవనంలో నిర్వహిస్తుండటం. . వంటగది పైకప్పును రేకులతో నిర్మించడం వల్ల.. బల్లి పడిన విషయాన్ని సిబ్బంది గుర్తించలేకపోయారని ప్రిన్సిపల్ దామోదర పేర్కొన్నారు.



భోజనంలో పడిన బల్లి



అస్వస్థతకు గురైన విద్యార్థులకు 108 వాహనంలో వైద్యం అందజేస్తున్న వైద్యులు

- రాష్ట్ర విభజనతో ఆదరణ కరవు
- విద్యార్థులకు అందని పుస్తకాలు
- ప్రైవేటుగా కొనుగోలు
- ప్రాంతీయ కేంద్రాలు మూత

ప్రభుత్వ కళాశాలల్లో పుస్తకాలు ఇవ్వడం లేదు... విద్యార్థుల బాధల్ని పట్టించుకోవడం లేదు.. ఇంటర్ నుంచి డిగ్రీ, పీజీ, బీఈడీ, డీఈడీ విద్యార్థులకు అసలు పుస్తకాలే రావడం లేదు. విద్యార్థులు ఎలా చదువుకోవాలంటారా..? అది దైవాధీనం.. వారి అదృష్టంపైనే ఆధారపడి ఉంటుంది. పుస్తకాలను ఇవ్వాల్సిన తెలుగు అకాడమి పూర్తిగా నిర్వీర్యం అయింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయం, ముద్రణాలయం తెలంగాణలో ఉండిపోవడంతో వాటిపై పూర్తి హక్కులను పొరుగు రాష్ట్రం తీసుకుంది. దీంతో ఆ రాష్ట్రానికి సంబంధించిన పుస్తకాలను వారు ప్రచురించి... విద్యార్థులకు ఇస్తున్నారు. మన రాష్ట్రానికి ఎలాంటి ముద్రణాలయం లేక పోవడంతో విద్యార్థులు ప్రైవేటు సంస్థలు ముద్రించిన పుస్తకాలపైనే ఆధారపడుతున్నారు.

తెలుగు అకాడమి.. సేవలు లేమి!



తిరుపతి తెలుగు అకాడమి ప్రాంతీయ కార్యాలయానికి తాళం వేసి.. వరండాలోనే కూర్చొన్న అధికారులు

ఈనాడు, తిరుపతి

ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు తెలుగు అకాడమి వైభవం వెలుగులీనుతూ ఉండేది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రమంతా అకాడమి వేదికగా పుస్తకాలు ప్రచురితమయ్యేవి. ఇవి ప్రాంతీయ కేంద్రాలకు వచ్చి... తరువాత కళాశాలలకు వెళ్లేవి. ఏటా జనవరి నుంచే ఈ తంతు జరిగేది. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం వేరు పడినప్పటి నుంచి పరిస్థితి మారిపోయింది. అసలు తెలుగు అకాడమి అనేది రాష్ట్రానికి లేకుండా పోయింది. విభజన చట్టంలోని 10వ షెడ్యూలులో ప్రతిష్ఠాత్మక సంస్థల పంపకం.. వాటి మధ్య ఉన్న సమస్యల్ని ఎలా తీర్చుకోవాలనే అంశాలున్నాయి. మొత్తం 170 సంస్థల తాలుకా వివరాలు అందులో ఉన్నాయి. దీనిలోనే తెలుగు అకాడమి వ్యవహారం ఉంది. ఇప్పటివరకు 10వ షెడ్యూలులో ఉన్న 140 సంస్థల పంపకం, వాటి విధుల తాలుకా వ్యవహారాలు పూర్తయ్యాయి. ఇక తెలుగు అకాడమిని మన రాష్ట్రం పట్టించుకోవడం మానేసింది. హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయం, ముద్రణాలయం తెలంగాణలో ఉండిపోవడంతో వాటిపై పూర్తి హక్కులను పొరుగు రాష్ట్రం తీసుకుంది. మన రాష్ట్రానికి ఎలాంటి ముద్రణాలయం లేదు. కేవలం ప్రాంతీయ కార్యాలయాలే నడుస్తున్నాయి.

ఉన్న వారికీ పని లేదు...

తెలుగు అకాడమి బాగా నడుస్తున్న సమయంలో ఏటా దీనిలో పనిచేసేవారు తీరిక లేకుండా గడిపేవారు.

రాష్ట్ర విభజన జరిగిన దగ్గర నుంచి అంటే... సుమారు 3 ఏళ్ల నుంచి తెలుగు అకాడమీల్లో పనిచేస్తున్న వారంతా ఎలాంటి పని లేకుండానే గడుపుతున్నారు. ఏటా సిలబస్‌లో మార్పులు... నిపుణులైన అధ్యాపకులతో సిలబస్‌ను తయారు చేయించడం... దాన్ని ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవడం... తర్వాత ప్రింట్స్ తీసి... ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపడం.. అక్కడ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తర్వాత మెటీరియల్‌ను ముద్రించడం... దాన్ని ప్రాంతీయ కార్యాలయాల్లో పెట్టుకొని... కళాశాలలకు సమాచారం అందించడం... వారు వచ్చి అవసరం మేరకు మెటీరియల్‌ను తీసుకెళ్లడం... ప్రైవేటు కళాశాలలైతే మెటీరియల్‌కు సంబంధించి డీడీలు తీసుకురావడం... మళ్లీ పుస్తకాలు సరిపోకపోతే పునఃముద్రించడం వంటి పనులు చేసేవారు. ప్రస్తుతం తిరుపతి ప్రాంతీయ కార్యాలయ పరిస్థితి చూస్తే దయనీయంగా కనిపిస్తోంది. తిరుపతి కోర్టు ఎదురుగా ఉన్న నగరపాలక సంస్థ భవనంలోని వరండాలో కార్యాలయం ఉంది. ఇక్కడ ఒకే ఒక్క ఉద్యోగి ఉన్నారు. ప్రస్తుతం అకాడమీలో 30 మంది ఉద్యోగులకు కూర్చొనే జీతాలు తీసుకుంటున్నారు.

కొనుక్కోవల్సిందే...

ఇంటర్ నుంచి ఉన్నత విద్యాభ్యాసం చేసే విద్యార్థులంతా పుస్తకాలను ప్రైవేటుగా కొనుక్కోవల్సిందే. అవి కూడా మార్కెట్లో నామమాత్రంగానే దొరుకుతున్నాయి. ఇక ఒక్కో విద్యార్థి పుస్తకాల కోసం రూ.2 నుంచి రూ.3 వేల వరకు వెచ్చించాల్సి వస్తోంది. ఇక వారికి సిలబస్ తయారు చేసే బాధ్యతను తెలుగు అకాడమి మర్చిపోయింది. దీంతో తెలంగాణ సిలబస్‌నే మన విద్యార్థులు చదువుతున్నారు. దానిలో తేడా ఉంటోందని... కేవలం 60 శాతం మాత్రమే సరిపోతోందని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. దీంతో వారి సిలబస్ చదివి తాము నష్టపోతున్నామని... ప్రత్యామ్నాయం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.

ఇక పేద విద్యార్థులు పుస్తకాలను కొనుక్కోలేక నానా కష్టాలు పడుతున్నారు.

రాయలసీమకు ఒకే బాధ్యుడు...

రాయలసీమ జిల్లాల్లో రెండు ప్రాంతీయ కేంద్రాలున్నాయి. తిరుపతి ప్రాంతీయ కేంద్రం పరిధిలోకి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలు వస్తే... అనంతపురం పరిధిలోకి కర్నూలు, అనంతపురం వస్తాయి. తిరుపతి కేంద్రం పరిధిలో సుమారు 160 వరకు కళాశాలలు ఉంటే, అనంతపురం ప్రాంతీయ కేంద్రం పరిధిలో సుమారు 110 ఉన్నాయి. ఇవి గతంలో తెలుగు అకాడమి వద్ద నుంచి పుస్తకాలను తీసుకెళ్లేవి. ఇప్పుడు ఈ కళాశాలలన్నీ ప్రైవేటు పుస్తకాలపైనే ఆధారపడ్డాయి. అధ్యాపకులు సైతం వాటినే కొనుగోలు చేసి... పిల్లలకు బోధిస్తున్నారు. ప్రైవేటు కంపెనీ ముంద్రించిన పుస్తకాల సిలబస్‌లో గత సంవత్సర పరీక్షల్లో ప్రశ్నలు ఎక్కువగా అడిగారో... దాన్ని ప్రతిపాదికగా చేసుకొని బోధన సాగుతోంది. ఆ కంపెనీ ముద్రించిన పుస్తకాలను కొనుక్కోవాలని విద్యార్థులకు సూచిస్తున్నారు.

ఎలాంటి ఆదేశం లేదు

గతంలో పరిస్థితి ఇప్పుడు లేదు. మాకు ఒక కార్యాలయమే లేదు. హైదరాబాద్‌లోనే ప్రధాన కార్యాలయం ఉంది. అక్కడ రాష్ట్రానికి సబంధించిన పుస్తకాలను ముద్రించడం లేదు. విద్యార్థులు తెలంగాణ సిలబస్ పుస్తకాలనే కొనుక్కుని చదువుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో తెలుగ అకాడమి తరపున ఎలాంటి కార్యక్రమం మేం చేయడం లేదు.

- విజయభాస్కర్, తిరుపతి, అనంతపురం బాధ్యులు, తెలుగు అకాడమి

నంద్యాల విజయం.. శ్రేణుల్లో నూతనోత్సాహం

జిల్లావ్యాప్తంగా తెలుగు తమ్ముళ్ల సంబరాలు


తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద టెంకాయలు కొడుతున్న ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నరసింహయాదవ్


శాంతిపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సంబరాలు చేసుకుంటున్న నాయకులు, కార్యకర్తలు

చిత్తూరు, ఈనాడు, తిరుపతి: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించండంతో ఆ పార్టీ జిల్లా శ్రేణుల్లో నూతనోత్సాహం నిండింది. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంత్రి అమర్‌నాథరెడ్డితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, ఎమ్మెల్యే సత్యప్రభ, మేయర్ హేమలత తదితరులు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యకర్తలు బాణసంచా పేల్చారు. చిత్తూరు, తిరుపతితోపాటు అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఆయా మండలాల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో కార్యకర్తలు వేడుకలు చేసుకున్నారు. టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

ఫలితంపై ఒకటే చర్చ

నంద్యాల ఉప ఎన్నికల ఫలితం అధికార పక్షానికి ఆనందాన్ని నింపితే... విపక్షానికి తీవ్ర నిరాశను మిగిల్చింది. తెదేపా నేతలు జిల్లావ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి బాణసంచా కాల్చి పండగ వాతావరణాన్ని సృష్టించారు. జిల్లాలోని విపక్ష ఎమ్మెల్యేలు, వారి అనుచరులు నిరాశతో ఉండిపోయారు. సోమవారం ఉదయం నుంచే సాధారణ ఎన్నికల ఫలితాల మాదిరిగా ఉప ఎన్నిక ఫలితంపై జిల్లాలోని చాలామంది నేతలు టీవీలకు అతుక్కుపోయారు. కౌంటింగ్ మొదలై మొదటి రౌండ్ ఫలితం సుమారు 9 గంటల ప్రాంతంలో బయటకు రాగానే తెదేపా నేతల్లో ఉత్సాహం కనిపించింది. ఇక ప్రతి రౌండ్‌లోనూ ఆధిక్యం పెరగడంతో చిత్తూరు, తిరుపతిలాంటి నగరాలతో పాటు గ్రామాల్లోనూ తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం కనిపించింది. తెదేపా వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. 10వ రౌండ్ పూర్తయ్యే సరికి ఆధిక్యం సుమారు 19 వేల వరకు రావడంతో పాటు విజయంపై కచ్చితమైన దీమా రావడంతో తెలుగు తమ్ముళ్లంతా రోడ్లెక్కి ఆనందాన్ని పంచుకున్నారు. ఇక విపక్ష పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు చాలామంది అజ్ఞాతంలోనే గడిపారు. మరోపక్క ప్రశాంత్‌కిషోర్ ప్రభావం పార్టీపై ఎంత మేర పడిందో.. సర్వేలను నమ్మితే ఏం జరుగుతుందో... పార్టీలో ఎక్కడ లోపాలున్నాయో అధినేతకు ప్రత్యక్షంగా చెప్పేందుకు కూడా కొందరు నాయకులు సమాయత్తమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే విపక్ష సిట్టింగ్ ఎమ్మెల్యేల పరిస్థితి, వారి అనుకూలతలు, ప్రతికూలతలపై రహస్య సర్వే చేసిన పీకే బృందంపై నంద్యాల ఉప ఫలితం సాక్షిగా విరుచుకుపడేందుకు కొందరు సభ్యులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. సర్వేలో జిల్లాలోని కొందరు సిట్టింగ్‌లకు ప్రతికూలంగానే ఫలితాలొచ్చాయని ఓ నాయకుడు పేర్కొన్నారు. ఇదే అదనుగా వారు పీకే బృందం పనిపట్టేందుకు తమ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకొని.. నియోజకవర్గంలోని వాస్తవ పరిస్థితిని వివరించేందుకు త్వరలోనే హైదరాబాద్ వెళ్లేందుకు రెడీ అవుతున్నారు.

నంద్యాల తీర్పు.. అభివృద్ధి వైపు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథరెడ్డి

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథరెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల ఎన్నికల ఫలితాల వెల్లడి అనంతరం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మానికి అధర్మానికి యుద్ధమన్న వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మాట్లాడాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై నంద్యాల నియోజకవర్గ ఓటర్లు నమ్మకముంచారని, రాష్ట్ర ప్రజలందరూ 2019 ఎన్నికల్లోను ఇదే తరహా తీర్పునిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జగన్ స్వయంగా నంద్యాల్లో తిష్టవేసి ఇంటింటి ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదని, 27వేల పైచిలుకు ఓట్లతో తెదేపా అభ్యర్థి విజయం సాధించడం వైకాపా పట్ల ప్రజలకు ఏమాత్రం విశ్వాసముందో వెల్లడైందన్నారు. ఎన్నికల కమిషన్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించిందని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నందునే పోలింగ్ శాతం పెరిగిందన్నారు. ముస్లిం, మైనారిటీ ఓటర్లు అధికంగా ఉండే నంద్యాలలో భారీ మెజారిటీ రావడం తెదేపా పట్ల అన్ని వర్గాల ప్రజలకున్న విశ్వాసాన్ని తెలియజేస్తోందన్నారు. కాకినాడ ఎన్నికల్లోను తెదేపా ఘన విజయం సాధిస్తుందని, రానున్న ఎన్నికల్లో రాయలసీమ జిల్లాల్లో అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, జడ్పీ అధ్యక్షురాలు గీర్వాణి, ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, నగర మేయర్ కఠారి హేమలత, నగర ఉప మేయర్ సుబ్రమణ్యాం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి

మంచిమాట



☛ ఇనుప కండరాలు, ఉక్కు నరాలతో నిర్మితమైన శరీరం, వజ్రాయుధం లాంటి దుర్భేద్యమైన సంకల్పాలనే నేను కోరేది. – స్వామి వివేకానంద

నేడు ఇస్కాన్‌లో రాధాష్టమి వేడుకలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతి ఇస్కాన్ మందిరంలో మంగళవారం శ్రీరాధాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మందిర అధ్యక్షుడు రేవతి రమణదాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాదిలో కేవలం రెండు రోజులు మాత్రమే అమ్మవారి దివ్యపాద దర్శనం ఉంటుందని, ఈ నేపథ్యంలో మంగళవారం రాధాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాద దర్శనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పాల్గొని అమ్మవారి పాద దర్శనం చేసుకుని తరించాలని కోరారు.

భావితరాలకోసం గోవులను సంరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాధామనోహర్‌దాస్

తిరుపతి(గాంధీ రోడ్డు), న్యూస్‌టుడే: గో సంరక్షణ ప్రతి ఒక్క పౌరుని బాధ్యతగా భావించి భవితరాల కోసం గోవులను సంరక్షించాలని గో సంరక్షకులు రాధా మనోహర్ దాస్ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆవులతో వచ్చే లాభం మానవాళికి ఎంతో అవసరమన్నారు. ఆవు ద్వారా వచ్చే పాలతో మనిషికి మతిమరుపు పోతుందని.. మూత్రంతో పలు వ్యాధులు దూరమవుతాయన్నారు. ప్రభుత్వం గోవులు, గేదెలు, ఎద్దులు, దూడలు కబేళాలకు పోకుండా వాటిని గోశాల నిర్వాహకుల సహకారంతో సంరక్షిస్తుందని తెలిపారు. న్యాయస్థానంలో కేసు నడిచినంత కాలం వారి సంరక్షణలో అవి ఉంటాయన్నారు. వాటి పోషణ విషయంలో విధివిధానాలు లేవని, ఫలితంగా గోవులు ఆకలికి అలమటించి మరణదశకు చేరుకుంటున్నాయన్నారు. దాతలు పశువులకు దాణాను అందిస్తేనే గోశాల నిర్వాహకులు గోవులను రక్షించగలరన్నారు. గో ప్రేమికులు స్పందించి గోవులకు దాణా అందించాలని కోరారు. ప్రభుత్వం గో సంరక్షణలో భాగంగా తన అధికారాన్ని ఉపయోగించుకుని విచక్షణ, విజ్ఞతతో సున్నితత్వాన్ని ప్రదర్శించాలన్నారు. సమావేశంలో గోశాల సందర్శకులు, పరిశీలకులు కె.అరవింద్‌బాబు పాల్గొన్నారు.


రైతు బజారులో కూరగాయల ధరలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతిలోని రైతు బజారులో కూరగాయల ధర(కిలో)ల వివరాలను ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తెలిపారు. సోమవారం నాటి ధరలు ఇలా..

టమోటా- రూ.32, వంకాయలు- రూ.26, రూ.36 బెండకాయలు- రూ.18, మిరపకాయలు- రూ.50, కాకరకాయలు- రూ.20, బీరకాయలు- రూ.20, కాలిఫ్లవర్- రూ.25, అల్లం- రూ.60, క్యారెట్- రూ.50, క్యాబేజి- రూ.20, దొండకాయలు- రూ.22, సొరకాయలు- రూ.10, ఉర్లగడ్డలు- రూ.18, తెల్లగడ్డలు- రూ.60, ఎర్రగడ్డలు- రూ.23, చామగడ్డలు- రూ.30, కందగడ్డలు- రూ.40, పందిరి చిక్కుడు- రూ.50, గోరుచిక్కుడు- రూ.24, దోస కాయలు- రూ.18, అరటికాయ(1)- రూ.10, మునక్కాయలు- రూ.50, బీట్‌రూట్- రూ.32, ముల్లంగి- రూ.24, బీన్స్- రూ.40, ఆకుకూరలు- రూ.5. ఈ ధరలు మంగళవారం ఉదయం 8గంటల వరకు అమలులో ఉంటాయి.

కరాటేలో చిన్నారి ప్రతిభ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ఇటీవల కడప జిల్లాలో నిర్వహించిన నాలుగో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్- 2017 పోటీల్లో స్థానిక ద్వారకానగర్‌లోని శ్రీ గీతాంజలి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థినీ హేమ సాయిలాలస బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ మాధవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్ముందు మరిన్ని బంగారు పతకాలను సాధించాలని తద్వారా మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించిన వారిలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు రాధిక, సుజాత, ఇన్‌ఛార్జ్ లక్ష్మీనారాయణ తదితరులు అభినందించారు.



చిన్నారిని అభినందిస్తున్న దృశ్యం

యువతరం.. తెలుగు స్వరం



క్షేత్రపాల్



గవర్నర్ నుంచి సత్కారం అందుకుంటున్న సుహాసిని

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: యువతరం తెలుగుస్వరాన్ని వినిపిస్తోంది. పరిశోధనలు నిర్వహిస్తూ.. పత్ర సమర్పణలు చేస్తూ.. మాతృభాషకు పట్టాభిషేకం చేస్తోంది. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకునే నేపథ్యంలో తెలుగు యువ రచయితలు విభిన్న కార్యక్రమాలకు రూపకల్పన చేస్తూ ముందుకెళ్తున్నారు. కవితలు రాయడం, సమకాలీన సామాజిక అంశాలపై పుస్తకాలను ప్రచురించడం, గ్రామీణ నేపథ్యంలో నేటికీ ప్రజానీకాన్ని పట్టి పీడిస్తున్న అంటరానితనం, పెత్తందారీ వ్యవస్థలను ప్రశ్నిస్తూ, ఆయా అంశాల్లో ప్రజానీకాన్ని చైతన్యవంతం చేస్తూ యువ రచయితలు సాగిస్తున్న తెలుగు రచనలు ఎంతో ఖ్యాతిని పొందుతున్నాయి. మంగళవారం గిడుగు రామమూర్తి పంతులు జయంతి నేపథ్యంలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా పలువురు యువ రచయితల విజయ ప్రస్థానంపై ప్రత్యేక కథనం.

తెలుగు, సంగీత శాస్త్రాల్లో డాక్టరేట్లు

తెలుగు, సంగీత శాస్త్రాల్లో డాక్టర్ సుహాసిని డాక్టరేట్ పట్టాలను అందుకుని ఇటు తెలుగు భాషాభివృద్ధికి, అటు సంగీత శాస్త్ర విస్తరణకు కృషిచేస్తున్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని తెలుగు అధ్యయన శాఖలో 'శ్రీవేంకటేశ్వర స్వామి ఆరాధన-ఆగమ నేపథ్యం' అనే అంశంపై ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్‌ను పొందారు. అదేవిధంగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంగీత శాస్త్ర విభాగాధ్వర్యంలో 'శ్రీవేంకటేశ్వర స్వామి పూజావిధానంలో సంగీతం యొక్క ప్రాధాన్యత' అనే అంశంపై ఆచార్య ద్వారం లక్ష్మి మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్‌ను పొందారు. తెలుగు భాషాభివృద్ధే ధ్యేయంగా 'తెలుగు సాహిత్యానికి తరిగొండ వెంగమాంబ సేవ', 'తెలుగు సాహిత్యంలో శ్రీవేంకటేశ్వర స్వామి', 'తొలి తెలుగు వాగ్గేయకారుడు అన్నమయ్య కీర్తనల ప్రాముఖ్యత', 'మొల్ల రామాయణంలో ఆధ్యాత్మిక భావన' తదితర అంశాలపై పత్ర సమర్పణలు చేశారు. దూరదర్శన్ తదితర ప్రసారమాధ్యమాల్లో కచేరీలు ఇవ్వడం, శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంలో వ్యాఖ్యానాలు.. ఇలా తరచూ చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ అనుబంధ పాఠశాలలో సంగీత ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు.

అభ్యుదయ మార్గంలో.. తెలుగు అక్షరం'

అభ్యుదయ మార్గంలో.. తెలుగు అక్షరాన్ని తీసుకెళ్లడంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ పీడీఎఫ్ పరిశోధకులు డాక్టర్ క్షేత్రపాల్ సఫలీకృతులయ్యారు. గ్రామీణులు, శ్రామిక వర్గాలు, మహిళలు, దోపిడీ వ్యవస్థలు, అవినీతి, పారదర్శకతకు దూరమౌతున్న ప్రభుత్వాల తీరు తదితర అంశాలపై డాక్టర్ క్షేత్రపాల్ పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు, పత్ర సమర్పణలు చేశారు. ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖలో 'కొడవటిగంటి కథలు-ఆర్థిక జీవన ప్రతిఫలనం' అనే అంశంపై డాక్టర్ కడియాల వెంకటరమణ మార్గదర్శకత్వంలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించి 2014లో డాక్టరేట్ పొందారు.

యువ రచయితగా ప్రస్థానాన్ని ప్రారంభించిన క్షేత్రపాల్.. 'అభ్యుదయం', 'ఆధునికం', 'భారతదేశం-నిరుద్యోగం', 'సమకాలీనం' అనే పుస్తకాలను రచించారు. పీహెచ్‌డీ పూర్తయ్యాక యూజీసీ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీసర్వేపలి రాధాకృష్ణన్ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌కు ఎంపికై.. 'తెలుగు కథానికల్లో మహిళ-ప్రపంచీకరణ ప్రతిఫలనం' అనే అంశంపై ప్రస్తుతం ఎస్వీయూ కేంద్రంగా పరిశోధనలు చేస్తున్నారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో యాభై పైచిలుకు పరిశోధన పత్రాలను సమర్పించారు. 2007 నుంచి 2014 వరకు తితిదే ఎఫ్‌ఎం రేడియలో వ్యాఖ్యాతగా, కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించారు.

మహిళా విశ్వవిద్యాలయం(తిరుపతి), న్యూస్‌టుడే: సంస్కృతంలోని తియ్యదనం, తమిళంలోని అమృతత్వం, కన్నడంలోని సుమధుర పరిమళం కలగలిసిన కమ్మనైన భాష తెలుగు. భారతదేశంలోని అతి ప్రాచీన భాషల్లో తెలుగు ఒకటి. భారత ప్రభుత్వం 2008లో తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా ఇచ్చి గౌరవించింది. అలాంటి తెలుగు భాషకు నేడు ఆదరణ కరవవుతోంది. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు తెలుగు మాట్లాడే విద్యార్థుల సంఖ్య, తెలుగు మాధ్యమం చదివే వారి సంఖ్య తగ్గుతోంది. మాతృభాష తెలుగును పరిరక్షించుకోవడానికి ఎందరో తెలుగు భాషాభిమానులు, తెలుగు పండితులు కృషి చేస్తున్నారు. ఈ కోవకు చెందినవారే డాక్టర్ వి.కృష్ణవేణి. శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు అధ్యయన శాఖాధిపతిగా పని చేస్తున్న ఆమె తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు.



డాక్టర్ కృష్ణవేణిని సన్మానిస్తున్న వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ప్రతినిధులు

తెలుగు భాషపై ఆసక్తి

2008లో శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పదోన్నతిపై వచ్చిన ఆమె విద్యార్థుల్లో తెలుగుపట్ల మరింత ఆసక్తిని కల్గించేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా పలు సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. 30 జాతీయ, 10 అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్నారు. తెలుగు భాష ప్రాచుర్యాన్ని, ప్రాశస్త్యాన్ని తెలియచేసే 40కిపైగా పత్రాలను సదస్సుల్లో సమర్పించారు. తెలుగుభాషతోపాటు విద్యార్థుల్లో భక్తి మార్గాన్ని పెంపొందించేందుకు 2014లో అన్నమయ్య సాహిత్యంపై సదస్సు నిర్వహించారు. 2016లో ఆగస్టులో నిర్విరామంగా 12గంటల పాటు పూర్తిగా మహిళలచే జాతీయ స్థాయి సదస్సు నిర్వహించి వండర్ బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సంపాదించారు. ఏటా కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, మాతృభాషా దినోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తూ తెలుగు భాష ప్రాముఖ్యతను విద్యార్థినులకు తెలియచేస్తున్నారు. అన్నమయ్య కీర్తనల్లో విద్యార్థినులకు శిక్షణ ఇవ్వడం, భగవద్గీత శ్లోకాలను నేర్పించడంతోపాటు ఏటా ఇస్కాన్ నిర్వహించే పోటీలలో విద్యార్థినులను భాగస్వాముల్ని చేయడం, తెలుగు భాషపై విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్విరామంగా నిర్వహిస్తున్నారు.

పుస్తక ప్రచురణలు

శ్రీకృష్ణదేవరాయ, వ్యాస సంకల్పం, అన్నమయ్య సాహిత్యం, శ్రీవైష్ణవ భక్తి తత్వం పుస్తకాలను రచించి ప్రచురించారు. తెలుగు భాషపై 30కిపైగా కవితలు, వ్యాసాలు రాశారు.

తెలుగుభాషాభివృద్ధికి కృషి

తెలుగు భాషోద్యమ సమితిలో ఉపాధ్యక్షురాలుగా ఉంటూ పాఠశాల, కళాశాల స్థాయిలో తెలుగు భాషాభివృద్ధికి కార్యక్రమాలను నిర్వహించడం, పలు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం, తెలుగు భాషపై పఠనాసక్తిని పెంపొందించడం, పద్యాలు, పాటలను నేర్పుతు న్నారు. తెలుగు భాషాభివృద్ధికి ఆమె సల్పుతోన్న నిర్విరామ కృషికి రాష్ట్ర ప్రభుత్వం 2015లో 'భాషాశ్రీ' అవార్డును డాక్టర్ కృష్ణవేణిని సత్కరించింది.

నంద్యాల ఉపఎన్నికల్లో ధర్మం వైపు ఓటర్లు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నంద్యాల ఉపఎన్నికల్లో ఓటర్లు ధర్మం, శాంతి వైపు మొగ్గుచూపారని టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త రవినాయుడు, జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ అన్నారు. నంద్యాల ఉపఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంతో సోమవారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల ప్రచారంలో వైకాపా నేత జగన్ ముఖ్యమంత్రిని బహిరంగంగా కాల్చివేయాలి, ఉరితీయాలంటూ చేసిన ప్రసంగం తెదేపాకు అనుకూలంగా మారిందన్నారు. వైకాపా అభ్యర్థి గెలిస్తే నియోజకవర్గంలో శాంతిభద్రతలు లోపిస్తాయని భావించిన ఓటర్లకు తెదేపాకు అనుకూలంగా వ్యవహరించారన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో జిల్లాలోని 14 స్థానాల్లో తెదేపా విజయం సాధించడం ఖాయమన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు. అనంతరం ప్లకార్డులు ప్రదర్శించి, టపాకాయలు కాల్చారు. కార్యక్రమంలో నాయకులు పత్తిపాటి వివేక్, లోకనాథం యాదవ్, హేమంత్‌రాయల్, ఓంకార్‌యాదవ్ పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఉచిత కంప్యూటర్ శిక్షణ- ఉపాధి

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: స్థానిక తుమ్మలగుంట రోడ్డులోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉపాధి కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు డైరెక్టర్ రామమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 90రోజుల వ్యవధిలో అకౌంట్ అసిస్టెంట్ యూజింగ్ ట్యాలీ, డెస్క్‌టాప్ పబ్లికేషన్స్‌పై రెండో బ్యాచ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్యాచ్ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉంటుందన్నారు. 18 నుంచి 32సంవత్సరాల వారు అర్హులని చెప్పారు. ఆసక్తిగల వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పదోతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల జాబితాలతో పాటు ఆరు ఫొటోలతో ఈ నెల 31వ తేదీ లోపు అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 0877-7970162, 9866769722కు సంప్రదించగలరు.

తిరుపతి



చిత్రం ప్రారంభోత్సవంలో చిత్ర బృందంతో మాజీ ఎమ్మెల్యే మోహన్

సామాజిక సందేశంతో 'మార్పు నాతోనే' చిత్రం

షూటింగ్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మోహన్

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: సామాజిక సందేశంతో 'మార్పు నాతోనే' చిన్న తరహా చిత్రం(షార్ట్‌ఫిల్మ్) ఎస్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కొండబాబు దర్శకత్వంలో రూపుదిద్దు కుంటోంది. సోమవారం ఈ చిత్ర షూటింగ్‌ను మాజీ ఎమ్మెల్యే ఎ.మోహన్ ప్రారంభించారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని, సామాజిక సందేశాలతో కూడిన చిత్రాలు మరెన్నో రావాలని మోహన్ ఆకాంక్షించారు. చిత్ర కథానాయకుడుగా సీనియర్ జర్నలిస్టు మించల నాగరాజు, కథానాయికగా కామాక్షి, ఏ.ఎల్.మురళీకృష్ణ, మాస్టర్ రోహిత్ తదితరులు నటిస్తున్నారు. చిత్ర నిర్మాతగా కందుకూరి సుజిత సురేంద్ర వ్యవహరిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆకుల సతీష్, వ్యాపారవేత్త చెంజి సిద్ధముని తదితరులు పాల్గొన్నారు.



యంత్రాన్ని పరిశీలిస్తున్న మణిసెల్వేషన్

నవజీవన్‌కు కంటి వైద్య పరికరం వితరణ

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరులోని నవజీవన్ కంటి ఆసుపత్రికి సోమవారం ఎస్‌బీఐ అత్యాధునికమైన సర్జికల్ మైక్రో స్కోప్‌ను వితరణ చేసింది. తిరుపతి జోనల్ ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రూ.10 లక్షల విలువైన యంత్రాన్ని నవజీవన్‌లో ఎస్‌బీఐ సీజీఎం మణిసెల్వేషన్, జీఎం దేశ్‌పాండే అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నవజీవన్ వేలది మందికి కంటి చూపును ప్రసాదిస్తోందన్నారు. నవజీవన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సర్జికల్ మైక్రో స్కోప్‌ను వితరణ చేశామన్నారు. గతంలో రూ.5లక్షల విలువైన యంత్రాలు, వ్యాను అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంతకుముందు నవజీవన్ అంధుల ఆశ్రమంలో చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నవజీవన్ వ్యవస్థాపకులు శ్రీధర్‌ఆచార్యులు, కార్యదర్శి శ్రీనివాసన్, ఎస్‌బీఐ డీజీఎం కులకర్ణి, ఏజీఎం పాత్రో, నవజీవన్ మెడికల్ డైరెక్టర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.81 కోట్లు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి హుండీ ఆదాయం రూ.2.81 కోట్ల మేర సోమవారం వచ్చింది. స్వామివారికి భక్తులు ఆదివారం సమర్పించిన కానుకలను తితిదే లెక్కించగా ఆదాయ వివరాలు వెల్లడయ్యాయి. యాత్రికుల రద్దీ అధికంగా ఉండడంతో హుండీ ఆదాయం మొత్తం ఎక్కువగా వచ్చింది.

అమ్మభాష.. మధురమైన భాష..

★ భాషాభివృద్ధిలో మమేకం
★ 'ఈనాడు-చర్చావేదిక'లో వక్తల మనోగతం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: మాతృభాష అభివృద్ధిలో ప్రతిఒక్కరు మమేకమవ్వాల్సిన అవసరముందని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన విశ్రాంతాచార్యులు ప్రతాప్ పిలుపు నిచ్చారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో సోమవారం కళాశాల అధ్యక్షులు సురేందర్ అధ్యక్షతన మాతృభాషాభివృద్ధిపై 'ఈనాడు-చర్చావేదిక' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య ప్రతాప్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు సామాన్యుడి భాషను ఆధారంగా చేసుకుని తెలుగు భాషాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వ్యవహారిక భాషలోని మాధుర్యాన్ని గ్రహించిన గిడుగు ఆ దిశగా భాషాభివృద్ధికి కృషిచేయడంతో పాటుగా, ఎన్నో రచనలతో తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలను సైతం అందులో భాగస్వామ్యం చేశారని గుర్తుచేశారు. కళాశాల అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ప్రత్యేక సంభాషణ శిబిరాల ద్వారా భాషపై పట్టును పెంచుకుని, పూర్తిస్థాయిలో తెలుగు భాషలో మాట్లాడాలని సూచించారు. కళాశాల పరిపాలనను తెలుగు భాషలోనే సాగిస్తున్నట్లు చెప్పారు. తెలుగు విభాగాధిపతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాతృభాషలో పట్టును సాధిస్తేనే ఇతర భాషల్లో రాణించగలుగుతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రామనాథం, డాక్టర్ భూపతి నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, 'ఈనాడు-చర్చావేదిక'లో ప్రసంగిస్తున్న ఆచార్య ప్రతాప్

భావవ్యక్తీకరణకు ఉపయుక్త సాధనం



భావవ్యక్తీకరణకు ఉపయోగపడే గొప్ప సాధనం తెలుగు భాష. అమ్మను ప్రేమించినట్లే అమ్మభాషను సైతం ప్రేమించాలి. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది కోట్ల పైచిలుకు ప్రజలు తెలుగు భాషను తమ మాతృభాషగా చేసుకున్నారు. ప్రపంచ భాషల్లో 17వ స్థానంలో తెలుగు భాష నిలిచింది. గిడుగు రామమూర్తి పంతులను ఆదర్శంగా తీసుకుని తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంది.

- మానస, డిగ్రీ విద్యార్థిని

ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేయాలి



తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాలనా భాషగా తెలుగును పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత పాలకులదే. విద్యార్థుల్లో భాషాభిమానం పెరగడానికి పద్యపఠన పోటీలను, పుస్తక దినోత్సవాలను తరచూ నిర్వహించాలి. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అమలు చేస్తున్న రీతినే ఇక్కడా తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి.

-అశ్విని, డిగ్రీ విద్యార్థిని

వెలుగులోకి అముద్రిత గ్రంథాలు



మాతృభాషలోని మాధుర్యాన్ని తెలియజేస్తూ మహనీయులు రచించిన ఎన్నో అముద్రిత తెలుగు గ్రంథాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలుగు కవులు, రచయితలు, యువ పరిశోధకులకు ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేదు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే భాషాభివృద్ధికి మేలు జరుగుతుంది. పాలకులు ఆ దిశగా ఆలోచించి విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లోని తెలుగు పరిశోధకులను ప్రోత్సహించాలి. **- రామానాయుడు**

తెలుగును పునరుద్ధరించాలి



ఉన్నత విద్యలోని వివిధ తరగతుల్లో తెలుగును పునరుద్ధరించాలి. తెలుగు మాధ్యమ పాఠశాలలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలి. ప్రధానంగా నగరపాలక, పురపాలక పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాచీన భాషకు రావాల్సిన నిధులను రాబట్టుకోవాలి. ఆ నిధులను పూర్తిస్థాయిలో తెలుగు భాషాభివృద్ధికి ఖర్చుచేయాలి. తెలుగు అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. **-సురేష్ నాయక్, డిగ్రీ విద్యార్థి**

వైకాపా పదజాలంతో తెదేపా మెజారిటీ పెరిగింది

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: నంద్యాల ఎన్నికల్లో భాగంగా వైకాపా నాయకులు చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా వాడిన పదజాలమే తెదేపాకు మరింత మెజార్టీని చేకూర్చిందని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్.విజయలక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించిందనడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలేనని స్పష్టం చేశారు. నంద్యాల అర్బన్, గ్రామీణ, గోస్పాడు మండలాల్లో తెదేపా అధిక మెజారిటీ సాధించడం హర్షణీయమని తెలిపారు. అందుకు సహకరించిన నంద్యాల ఓటర్లకు తెలుగు మహిళా విభాగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాలలో గెలుపు తమదేనని పలు సందర్భాల్లో ప్రగల్భాలు పలికిన వైకాపా 2019కి కనుమరుగు కావడం ఖాయమని విమర్శించారు.

వ్యభిచార గృహాలుగా లాడ్జీలు

9మంది ముఠా అరెస్టు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: మహిళలకు మాయమాటలు చెప్పి.. డబ్బు ఆశ చూపి బెదిరించి భయపెట్టి పడుపు వృత్తిలోకి దింపుతున్న 9మందిని పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి తూర్పు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పు సబ్‌డివిజన్ డీఎస్పీ మునిరామయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఉన్న సాయి అమృత లాడ్జి, సాయి విజయ, అశోక్ రెసిడెన్సీ, హరిచరణ్ లాడ్జిలు ఓ ముఠాగా ఏర్పడి వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరందరు మధ్యవర్తులుగా ఉంటూ ఆటోడ్రైవర్లతో సంబంధాలు పెంచుకుని ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్‌కు వచ్చే భక్తులు, స్థానికులకు ఎరవేసి వ్యభిచారం చేయిస్తున్నట్లు తెలిపారు. వీరు ఇతర ప్రాంతాలకు చెందిన మహిళలకు డబ్బు ఆశ చూపి పడుపు వృత్తిలోకి దింపుతున్నారన్నారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా నగరంలోని ఓ లాడ్జి యజమాని శ్రీనివాసులను అదుపులోకి తీసుకున్నామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. యజమానితోబాటు వీరికి సహకరిస్తున్న మరో 8మంది మేనేజర్లు, రూమ్ బాయ్‌లను అరెస్టు చేశామన్నారు. ఆధ్యాత్మిక నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని, నగరంలోని పలు లాడ్జిలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసుకు సంబంధించి పర్మినెంట్ షీట్‌ను తెరుస్తున్నట్లు చెప్పారు. పట్టుబడిన వ్యక్తులకు, మహిళలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపినట్లు వివరించారు. సమావేశంలో తూర్పు పోలీస్‌స్టేషన్ సీఐ రామ్‌కిశోర్, పోలీసులు పాల్గొన్నారు.



అదుపులోకి తీసుకున్న నిందితుల వివరాలు తెలుపుతున్న ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య

తిరుపతి సినిమా



ప్రతాప్ -	నేనే రాజు నేనే మంత్రి
జయశ్యామ్-	అర్జున్‌రెడ్డి
విఖ్యాత్-	ఆనవెల్
బిగ్‌సినిమా-	లై
వేల్‌రామ్స్-	బాహుబలి 2
జగత్-	అర్జున్‌రెడ్డి
శ్రీనివాస-	నక్షత్రం
కృష్ణతేజ-	నేనేరాజు నేనేమంత్రి
సంధ్య -	వివేకం
సీవీఎస్-	ఆనందోబ్రహ్మ
మినీ ప్రతాప్-	ఫిదా
శ్రీనివాసతేజ-	జంటిల్‌మెన్(హిం)
పీజీఆర్-	జయ జానకి నాయక
తేజ -	గౌతమనంద
ఐ.ఎస్.మహల్-	అందగాడు
పళని-	పోదువగ ఎన్ మనసు తంగం(త)

తెదేపా విజయంపై ఆలయంలో పూజలు

తుమ్మలగుంట, తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో తుమ్మలగుంట వద్ద ఉన్న శక్తి చాముండేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతి గ్రామీణ మండలం తుమ్మలగుంట గ్రామకమిటీ అధ్యక్షులు బిరుదాల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆలయం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం బాణాసంచా పేల్చి నాయకులు కార్యకర్తలు సందడి చేశారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా రైతు నాయకులు బి.కృష్ణారెడ్డి, గురవారెడ్డి, తులసీరామిరెడ్డి, రాజేంద్రరెడ్డి, నాగభూషణంరెడ్డి, చెవిరెడ్డి రఘునాథరెడ్డి, రేవంత్, వరదరాజులు, కేశవులు, మునిరామానాయుడు, చెంగల్రామానాయుడు, మాజీ ఎంపీటీసీ సరస్వతి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిఠాయిలు పంపిణీ..నంద్యాల ఉపఎన్నికల్లో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన సందర్భంగా సోమవారం జడ్పీటీసీ సభ్యురాలు కరకంబ్ల సుభాషిణి మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందికి, నాయకులకు ఆమె మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.



ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న గ్రామకమిటీ అధ్యక్షులు బిరుదాల భాస్కర్‌రెడ్డి

వాహనబేరర్లకు తీవ్రగాయాలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి వాహనం మోసే పల్లకిబోయిలు ఇద్దరు సోమవారం గాయపడ్డారు. తిరుపతి నుంచి తిరుమలకు విధులకు ద్విచక్ర వాహనంపై వస్తూ రెండో కనుమ రహదారిలో ఐదో కిలోమీటరు వద్ద ప్రమాదం జరిగింది. వాహనం అదుపుతప్పడంతో వాహనబేరర్లు ఎన్.గోవిందరెడ్డి(50), సుబ్బరాయుడు(49) కిందపడి గాయపడ్డారు. వీరిలో గోవిందరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నైకి తరలించారు. సుబ్బరాయుడుకు స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదంపై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.



గాయపడిన గోవిందరెడ్డి

నేడు 'రైతుకోసం' ఫోన్-ఇన్

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే : అన్నదాతల అభ్యున్నతే ధ్యేయంగా పంటల సాగులో నూతన పద్ధతులు, సమస్యల పరిష్కారం కోసం మంగళవారం 'రైతు కోసం' పేరుతో ఫోన్-ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు విజయకుమార్ తెలిపారు. ఉదయం 10 నుంచి 10.30 గంటల మధ్య జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు కోసం ఫోన్-ఇన్ జరుగుతుందన్నారు. విత్తనాలు, ఎరువులు, నవ ధాన్యాలు, మామిడి సాగు, వ్యవసాయ పంట రుణాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, విత్తనాలు, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖలలో అమలయ్యే ప్రోత్సాహక రాయితీ పథకాలు, సూక్ష్మనీటిసాగు పథకం, పట్టుపరిశ్రమ శాఖలకు సంబంధించి ఏదైనా సందేహాలు, సమస్యలుంటే ఫోన్ నెం.08572-241474కు ఫోన్ చేసి రైతులు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పూర్ణాహుతితో శత చండీయాగం సమాప్తం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో గత అయిదు రోజులుగా రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ నిర్వహించిన శత చండీయాగం సోమవారం వైభవంగా ముగిసింది. ఇందులో భాగంగా తిరువణ్ణామలైకు చెందిన అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం వ్యవస్థాపకులు శివానందలహరి స్వామి ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి నిర్వహించారు. చివరిరోజు యాగశాలలో నిత్యార్చన, రుద్రహవనం, పూర్ణాహుతి, కలశోద్వాసన తదితర పూజలు నిర్వహించారు. యాగంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో యాగశాల సందడిగా మారింది. యాగానికి తరలివచ్చిన దంపతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. పూజలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాగ నిర్వాహకులు శివానంద లహరి స్వామి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి శరవేగంగా సాగాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి చండీదేవి ఆశీస్సులు లభించాలని కోరుతూ యాగం నిర్వహించామన్నారు. అయిదురోజులపాటు నిర్వహించిన యాగానికి తిరుపతి పరిసర ప్రాంతాల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. అందరి సహకారంతో యాగం విజయవంతంగా ముగిసిందన్నారు. కార్యక్రమంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో రాష్ట్రంలో మరోచోట మూడో చండీయాగం నిర్వహించనున్నామని చెప్పారు. పూర్ణాహుతి కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, తితిదే మాజీ ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, శ్రీసాయి సుధా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేతలు డాక్టర్ సుకుమార్, డాక్టర్ సుధారాణి, నిర్వహకులు మధుసూదన్‌నాయుడు, సందీప్, తెదేపా నాయకులు డాక్టర్ బీఎల్ సంజయ్, శ్రీనివాసులు, రాజ్‌కుమార్, మధు, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న శివానందలహరిస్వామి

స్వామివారి లడ్డూ రూ. లక్ష

కందులవారిపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే: చంద్రగిరి మండలం కందులవారిపల్లిలో సోమవారం శ్రీవినాయకస్వామి వారి ప్రతిమ గ్రామోత్సవ సేవలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకచవితి సందర్భంగా స్వామివారికి మహానైవేద్యంగా సమర్పించిన 32 కిలోల లడ్డూను బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కనుమూరి గోపాల్‌నాయుడు లడ్డూను రూ. 1.01 లక్షలకు దక్కించుకున్నారు. అనంతరం ఆయన లడ్డూను భక్తులకు పంపిణీ చేశారు.



వేలంపాటలో సొంతం చేసుకున్న లడ్డూతో గోపాల్‌నాయుడు

ముగిసిన గ్రూప్-1 పరీక్షలు

*** పకడ్బందీగా నిర్వహణ * చివరిరోజున పరీక్షకు 61.99శాతం హాజరు**

తిరుపతి(రెవెన్యూ), న్యూస్‌టుడే: ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రధాన పరీక్షలు సోమవారం తిరుపతిలో ముగిశాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాల్లో ఆరురోజుల పాటు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షల నిర్వహణను పరీక్ష సమన్వయ కర్త, డీఆర్వో రజియా బేగం పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొదటి రోజు పరీక్షకు 66.92 శాతం అభ్యర్థుల హాజరు నమోదు కాగా, చివరి రోజున 61.99శాతం నమోదైంది. గ్రూప్-1 పోస్టులకు తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా 79 పోస్టులకు వేల సంఖ్యలో అభ్యర్థులు ప్రధాన పరీక్షకు హాజరయ్యారు. ఒక్కో పోస్టుకు 1:10 లెక్కన పోటీ నెలకొనడం హాజరుశాతంపై ప్రభావం చూపిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సోమవారం తిరుపతిలోని శ్రీపద్మావతి జూనియర్ కళాశాల, శ్రీపద్మావతి డిగ్రీ, పీజీ కళాశాల పరీక్షా కేంద్రాల్లో మొత్తం 831మందికి గాను 514మంది హాజరయ్యారు. 317మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 61.99 శాతం అభ్యర్థుల హాజరు నమోదైంది. శ్రీపద్మావతి జూనియర్ కళాశాల కేంద్రంలో 400మందికి 262మంది హాజరు కాగా, 138మంది గైర్హాజరయ్యారు. ఎస్పీడబ్ల్యూ డిగ్రీ, పీజీ కళాశాలలో 431మందికి గాను.. 252మంది అభ్యర్థులు హాజరు, 179మంది గైర్హాజరయ్యారు. పరీక్షల ప్రక్రియ పూర్తవడంతో జవాబు పత్రాలను తరలింపు ప్రక్రియను డీఆర్వో దగ్గరుండి పర్యవేక్షించారు.



పరీక్ష కేంద్రం పరిశీలిస్తున్న డీఆర్వో రజియా బేగం

అర్ధగిరి ధర్మకర్తల మండలి నియామకం

అర్ధగిరి (తవణంపల్లె), న్యూస్‌టుడే: అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండలిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున సోమవారం దేవాదాయశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అర్ధగిరి ధర్మకర్తల మండలి నాలుగు సంవత్సరాలుగా ఏర్పాటు చేయలేదు. 2013 జనవరి 5వ తేదీన ఆలయ ధర్మకర్తలమండలి పదవీకాలం పూర్తయింది. నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలని 2014 అక్టోబరు మాసంలో ప్రభుత్వం సూచించింది అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల మండలికి 66 మంది దరఖాస్తు చేసుకున్నారు. పది మందికి స్థానం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వారిలో డి.శ్రీనివాసులు, ఎన్.మునస్వామి, బి.అశోక్ రెడ్డి, కె.చంద్రశేఖర్, సి.గాంధీ, పి.రాజేశ్వరి, కె.వినాయక, పి.సుగుణాకర్ రెడ్డి, జి.శ్రీనివాసులు, కె.వేణుగోపాలాచార్యులు ఉన్నారు.



అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయం

చెన్నై పోర్టును సందర్శించిన టాస్క్‌ఫోర్స్ అధికారులు

డీఆర్ఐ డైరెక్టర్ అధికారులతో సమావేశం

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: సముద్రం ద్వారా ఎర్రచందనం అక్రమ రవాణాకు కీలంగా మారిన చెన్నైలోని పోర్టును ఏపీ టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐజీ డాక్టర్ మాగంటి కాంతారావు, డీఎస్పీ హరినాథ బాబు, ఎస్సై అశోక్‌కుమార్.. డీఆర్ఐ, కస్టమ్స్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇటీవల స్టీమర్ ద్వారా అక్రమంగా తరలించడానికి స్మగ్లర్లు ఉపయోగించిన కంటైనర్లను, కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను పరిశీలించారు. అనంతరం డీఆర్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ పి.ఉమాశంకర్, అడిషనల్ డైరెక్టర్ కె.రామకృష్ణలతో సమావేశమై ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్లను అణచివేయడంలో, అరెస్టు చేయడంలో సహకరించాలని కోరారు. పరస్పరం సమాచారం మార్చుకోవడంలో ఏపీ టాస్క్‌ఫోర్స్, డీఆర్ఐ కలసి పనిచేయాలని నిర్ణయించారు. ఎర్రచందనంపై నిర్వహించే సమావేశాలకు డీఆర్ఐ అధికారులు సైతం హాజరయ్యేలా కార్యాచరణ కోసం చర్చించారు. పోర్టులో స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను తిరిగి ఏపీకి తీసుకు వచ్చే అంశంపైనా అధికారులు చర్చించారు. దుంగల తరలింపునకు ఎదురయ్యే సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు మార్గాలను పరిశీలించారు.



చెన్నై పోర్టులో కస్టమ్స్ అధికారులు పట్టుకున్న ఎర్రచందనం దుంగలను పరిశీలిస్తున్న ఏపీ టాస్క్‌ఫోర్స్ ఐజీ డాక్టర్ కాంతారావు



జిల్లా సచివాలయం వద్ద భోజన విరామంలో ఆందోళన చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన బాట

నాగలాపురం ఎస్సైపై చర్యకు డిమాండ్

చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే : జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. నాగలాపురం తహసీల్దారు రేణుకపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన అంశంపై రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగులు జిల్లావ్యాప్తంగా ఆందోళన బాట పట్టారు. సోమవారం జిల్లా సచివాలయం, మదనపల్లె, చిత్తూరు, తిరుపతి రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల తహసీల్దారు కార్యాలయాల వద్ద ఉద్యోగులు భోజన విరామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సైపై చర్యలు తీసుకునేవరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విజయసింహారెడ్డి చెప్పారు. జిల్లా సచివాలయంలోని రెవెన్యూ ఉద్యోగులతో కలిసి సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎస్సైపై చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సచివాలయ డివిజన్ అధ్యక్షుడు పార్థసారథి, ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(కొర్లగుంట), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ బ్యాంకర్ల గ్రామీణ, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే 45రోజుల శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకోవాలని సెట్విన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న సంస్థ శిక్షణ కేంద్రంలో సెప్టెంబర్ 13నుంచి అక్టోబరు ఏడో తేదీవరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మొబైల్ సర్వీసింగ్, ఎంఎస్ ఆఫీస్, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్, ఎలక్ట్రీషియన్, పంపుసెట్ మరమ్మతులపై 45రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. అర్హులైన, ఆసక్తి గల విద్యార్థులు www.bird.org అనే వెబ్‌సైట్ నుంచి వివరాలు పొందడంతో బాటు దరఖాస్తు చేయాలని స్పష్టం చేశారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం, పూర్తికాలం శిక్షణ పొందిన అభ్యర్థులకు రానుపోను ఛార్జీలు ఇవ్వనున్నట్లు సీఈవో తెలిపారు. వివరాల కోసం పని దినాల్లో 0877-2286921 అనే నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని వారు తెలిపారు.

రేపు కలికిరిలో 'సంకల్పంతో సాకారం'

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : వ్యవసాయంలో రెండింతల ఆదాయాన్ని సాధించడానికి రైతుల సంకల్పం తీసుకోవాలన్న తలంపుతో కేంద్రప్రభుత్వం 'సంకల్పంతో సాకారం' కార్యక్రమాన్ని బుధవారం కలికిరిలో నిర్వహిస్తున్నట్లు కృషివిజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.పి.బాలహుస్సేన్‌రెడ్డి తెలిపారు. కలికిరి మార్కెట్‌యార్డులో జరిగే ఈ కార్యక్రమంలో పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కిషాన్‌మేళా నిర్వహించి ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో రైతులకు రాయితీపై బిందుసేద్యం పరికరాలను అప్పటికప్పుడే అందజేయనున్నట్లు వివరించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, వన్‌బీ, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కరెంటు బిల్లు నకలు, రెండు ఫొటోలు అందజేస్తే తక్షణమే వారికి బిందుసేద్యం స్ప్రింక్లర్లు మంజూరు చేయనున్నట్లు వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

24గంటల్లో ఆర్టీసీ పార్శిళ్ల చేరవేత

పకడ్బందీగా పార్శిళ్ల వ్యాపారం

మదనపల్లె(అర్బన్), న్యూస్‌టుడే: ఆర్టీసీలో ప్రవేశపెట్టిన పార్శిళ్ల వ్యాపారం పకడ్బందీగా నిర్వహణతో పాటు 24 గంటల్లో వస్తువులను రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా చేరవేస్తామని, ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కమర్షియల్ జోనల్ మేనేజరు శేషయ్య కోరారు. స్థానిక డిపోల పరిధిలో పార్శిల్ కార్యాలయాన్ని ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఆయా డిపోల మేనేజర్లతో పాటు కొత్తగా నియమితులైన పర్యవేక్షకులకు వ్యాపారంపై పలు సూచనలు అందజేశారు. అనంతరం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 'నిషేధిత సరకుల మినహా అన్ని రకాల కవర్లతో పాటు పూలు వంటి 50కిలోల బరువు గల పార్శిళ్లను రాష్ట్రంలోని 11వేల బస్సుల ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి ఇతర ప్రాంతాలకు చేరవేస్తాం. ఆర్టీసీ ద్వారా పంపే సీల్డు కవర్లను స్కానింగ్ చేయడంతోపాటు, పార్శిళ్లకు బీమా సౌకర్యం కల్పిస్తున్నాం. వస్తువులను తూకం వేయడానికి కంప్యూటర్ మిషన్లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రభుత్వ నిబంధనల మేరకు తక్కువ ధరలతోనే కవర్లను, సరకులను రవాణా చేస్తాం. పార్శిళ్ల కార్యాలయాల వద్ద సీసీ కేమెరాలను ఏర్పాటు చేసి, పొరుగు సేవల ద్వారా కంప్యూటర్ వ్యవస్థను అనుసంధానం చేస్తాం. ప్రతి కవర్‌కు బార్ కోడింగ్‌ను కేటాయిస్తాం. కవర్లు, ఇతర వస్తువులను అత్యంత జాగ్రతగా చేరవేసేందుకు సిబ్బందికి ఆదేశాలిచ్చాం. ప్రజలు ఆర్టీసీ ద్వారా తమ కవర్లు, ఇతర వస్తువులను పంపడానికి ముందుకు రావాలి. జిల్లాలో మదనపల్లె, చిత్తూరు, తిరుపతి వంటి ముఖ్యమైన పట్టణాల డిపోలకు నెలకు రూ.లక్ష మేరకు వ్యాపార లక్ష్యాన్ని నిర్దేశించామని' ఆయన తెలిపారు. సమావేశంలో కమర్షియల్ జిల్లా మేనేజరు సురేష్‌బాబు, డీఎంలు పెద్దన్నశెట్టి, రాజాగజలక్ష్మి, సీఐలు శివప్రసాద్, ధనలక్ష్మి, డీవీరమణ, కార్గో సూపర్‌వైజర్లు పూలశ్రీనివాసులు, బీఎస్ఎస్‌రెడ్డి, బి.ఎన్.రాజు, పి.విజయకుమార్, యూనియన్ నాయకులు సీఏబాబు, మునికృష్ణ, జీఆర్‌బాబు, బీఎస్ఆర్‌రెడ్డి, జీ.కె.మూర్తి, జయరామిరెడ్డి, ఏజెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



కమర్షియల్ జోనల్ మేనేజరు శేషయ్య

ఎరువుల విక్రయంలో అక్రమాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి) ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరిగేలా ఈ-పోస్ విధానానికి అధికారులు శ్రీకారం చుట్టారు.

డీబీటీ పద్ధతి అమలు

జిల్లా వ్యాప్తంగా 496 ఎరువుల దుకాణ డీలర్లు ఉన్నారు. ఈ-పోస్ ఆధారిత (వేలిముద్ర ఆధారంగా) ఎరువుల విక్రయాలకు ప్రతి డీలరుకు ఈ-పోస్ యంత్రం తప్పనిసరి. ఎరువుల కంపెనీలు రెండు విడతలుగా 433 యంత్రాలు సరఫరా చేసింది. నగరి, సత్యవేడు డివిజన్ల పరిధిలో ఎనిమిది మండలాల్లోని 63 డీలర్లకు మినహా జిల్లా వ్యాప్తంగా మిగిలిన 433 డీలర్లకు అందచేశారు. ప్రభుత్వం వెబ్‌ల్యాండ్ ఆధారంగా రైతుల వివరాలు సేకరించి ఆధార్‌కు అనుసంధానం చేసి ఈ-పోస్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే ఈ విధానంపై వ్యవసాయాధికారులు, డీలర్లకు శిక్షణ ఇచ్చారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి ఈ విధానం అమలు చేయాలని మొదట అధికారులు నిర్ణయించారు. పలుమార్లు వాయిదాలు పడుతూ వచ్చాయి. తప్పవని సరిగా ఈ దఫా అమలు చేయాలనే దృఢసంకల్పంతో అధికారులు ముందుకెళుతున్నారు.

ఎన్నో ప్రయోజనాలు

భూమి ఉన్న రైతులందరికీ ఎరువులు అందుతాయి. అక్రమ వ్యాపారం పూర్తిగా తగ్గిపోతుంది. రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. బిల్లులు లేకుండా వ్యాపారం కుదరదు. ఎమ్మార్పీ మించి విక్రయించే పరిస్థితి ఉండదు. ఫలితంగా రైతులకు న్యాయం జరుగుతుంది. ఈ-పోస్ విధానంలో రాయితీ కంపెనీలకు జమ అవుతుంది. ఈ విధానంలో చిన్న, సన్నకారు రైతులకే ఎక్కువగా ప్రయోజనాలు దక్కనున్నాయి.

ప్రయోజనకరమే..

జిల్లాలో ఈ-పోస్ పద్ధతిలో ఎరువుల పంపిణీని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాం. డీలర్లకు ఈ-పోస్ మిషన్లు అందచేసి..సాంకేతికపరంగా వినియోగంపై అవగాహన కల్పించాం. నూతన విధానం విజయవంతానికి డీలర్లు, రైతులు సహకరించాలి. ఈ విధానం రైతాంగానికి ఎంతో ప్రయోజనకరం.

- విజయకుమార్, జేడీ, వ్యవసాయ శాఖ

నీరు-ప్రగతి.. ఏదీ పురోగతి!

(మొదటి పేజీ తరువాయి) జీఎస్టీ ప్రభావంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

పన్ను పరిస్థితేంటి..?

గతంలో ఏవైనా పనులు చేస్తే గుత్తేదారులకు బిల్లులు చెల్లించే సమయంలో 5% విలువ ఆధారిత పన్ను(వ్యాట్) మినహాయించి ఇచ్చేవారు. తర్వాత ఆ మొత్తాన్ని గుత్తేదారు తిరిగే పొందే అవకాశం ఉండేది. జీఎస్టీ వల్ల 12% పన్ను మినహాయించాల్సి ఉంది. ఇప్పటికే టెండర్లు ద్వారా ఒప్పందాలు జరిగి, పనులు ప్రారంభించిన గుత్తేదారులు ఈ విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు గతంలో రూ.10 లక్షల పని చేస్తే 5% వ్యాట్ పన్ను(రూ.50వేలు) మినహాయించేవారు. జులై ఒకటి నుంచి వ్యాట్ పన్ను లేదు. జీఎస్టీకు 12% అంటే రూ.10లక్షల పనికి రూ.1.20లక్ష పన్ను రూపంలో చెల్లించాల్సి ఉంది. దీనికి అదనంగా నిర్మాణ సమయంలో అవసరమైన సామగ్రి కొనుగోలు చేయాలన్నా.. జీఎస్టీ ప్రభావం చూపుతోందని గుత్తేదారులు వాపోతున్నారు. దీంతో జీఎస్టీ నీరు ప్రగతి పథకానికి ప్రతిబంధకంగా మారిందని చెబుతున్నారు.

అయోమయంలో అధికారులు

జిల్లాలో ఈ ఏడాది 4781 నామినేషన్ పనులు(రూ.10లక్షల వ్యయం కంటే తక్కువ) రూ.374కోట్లతో మంజూరయ్యాయి. వాటిలో చాలావరకు ఇప్పటికే పూర్తయ్యాయి. నేటికి ఒక్క బిల్లు కూడా మంజూరు కాలేదు. గతంలోలాగా 5% వ్యాట్ ఇప్పుడు లేదు. జీఎస్టీ పన్ను శాతం తెలియదు. జలవనరుల పనులకు ఎంత పన్ను విధించాలని ప్రభుత్వం నిర్ణయించలేదు. దీంతో జిల్లాలో అధికారులు పూర్తయిన పనులకు బిల్లు సిద్ధం చేసి పీవో కార్యాలయానికి సమర్పించలేకపోతున్నారు.

కమిటీ నిర్ణయిస్తుంది..

పనులు జరగడానికి జీఎస్టీకి ఎలాంటి సంబంధం లేదు. బిల్లు సమయంలో జీఎస్టీ గురించి ఆలోచిస్తాం. చిన్న, పెద్ద పనులు లేకుండా ఏ బిల్లు అయినా జీఎస్టీ వర్తిస్తుంది. ఎంతమేర వర్తిస్తుందనే అసలు సమస్య. దీనిపై స్పష్టత కోసం ప్రభుత్వం ఈఎన్‌సీ ఆధ్వర్యంలో కమిటీని వేసింది. పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చేవరకు జిల్లాలో బిల్లులు మంజూరు చేయడం లేదు. తాత్కాలికంగా పెండింగ్‌లో పెట్టాం. గతంలోనూ ఈ పనులకు 5% వ్యాట్ ఉండేది. ప్రస్తుతం 4నుంచి 8 శాతం మధ్య ఉండొచ్చు.

- శ్రీరామకృష్ణ, ఎస్ఈ, జలవనరుల శాఖ, చిత్తూరు

సాహితీవేత్తలకు 'మాతృభాషా సేవా పురస్కారం'

(మొదటి పేజీ తరువాయి) నుంచి ఆహ్వానం అందింది. మంగళవారం సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా జరిగే తెలుగు భాషా దినోత్సవంలో ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఈ ముగ్గురు ప్రముఖులు అవార్డులను అందుకోనున్నారు. ప్రశంసాపత్రంతోపాటు నగదు బహుమతిని ప్రభుత్వం అందజేయనుంది.


తెలుగు భాషకు సుదీర్ఘ సేవలు.. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో సుదీర్ఘకాలం ఆచార్యులుగా, పరిశోధకులుగా సేవలందించి విశ్రాంతి పొందిన ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు స్వస్థలం జిల్లాలోని ఉదయమాణిక్యం. ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖలో 25సంవత్సరాల పాటు ఆచార్యులుగా పనిచేశారు. తెలుగు భాషాభివృద్ధే ధ్యేయంగా ఆయన రచించిన 16గ్రంథాలు ముద్రితమయ్యాయి.

సాహితీ పీఠం వేదికగా తెలుగు సేవలు.... శకరంబాడి సాహితీ పీఠం వ్యవస్థాపకులు డాక్టర్ డి.మస్తానమ్మ స్వస్థలం కడప జిల్లా బద్వేలు. ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి ఆరు పురస్కారాలను అందుకున్నారు. 2016 జులైలో శంకరంబాడి సాహితీ పీఠం స్థాపించి తెలుగు భాషాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారు.

విశిష్ట రచయితగా గుర్తింపు.... వర్తమాన కథా సాహిత్యంలోనూ, నవలా సాహిత్యంలోనూ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న విశిష్ట రచయిత డాక్టర్ వీఆర్ రాసాని. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఆయన స్వస్థలం. ఈయన ఇప్పటివరకు వందకు పైగా కథలు, ఎనిమిది నవలలు, 9నాటకాలు, కొన్ని వందల కవితలు, వ్యాసాలు రాశారు. 2003లో అధికార భాషా పురస్కారం, 2016లో గురజాడ సాహితీ పురస్కారం, 2017లో ఉగాది పురస్కారం అందుకున్నారు.

భాషకు సౌరభం.. జాతికి గౌరవం

'జన్మభూమి కంటె స్వర్గంబు వేరేది.. మాతృభాషకంటె మధురమేది.. కన్న తల్లికంటె ఘన దైవమింకేది..' అన్నట్లు తెలుగుభాష వైభవాన్ని, సాహితీ మాధుర్యాన్ని దశదిశలా వ్యాపింపజేసిన మహనీయులు ఎందరో. వ్యావహారిక భాష పితామహునిగా తెలుగు భాషాభివృద్ధికి సమరశంఖం పూరించిన మహనీయుడు, భాషలోని సరళత్వాన్ని సామాన్యుల చెంతకు తీసుకెళ్లి అమ్మభాషకు కమ్మనైన అర్థంతోపాటు అందలాన్ని ఎక్కించిన భాషా భగీరథునిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు గిడుగు వేంకట రామ్మూర్తిపంతులు. అందుకే ఆయన జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం సుస్థిరమైన సార్థకతను చాటుకుంది.



గిడుగు .. భాషా పరిరక్షణకు గొడుగు

★ అమ్మభాషకు అందలం ★ భాషా పితామహుడు గిడుగు వేంకటరామ్మూర్తి

★ నేడు తెలుగుభాషా దినోత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే : ఏ భాషలోనైనా వ్యవహారికత ఉన్నప్పుడే ఆ భాషకు గుర్తింపు, ఆదరణ లభిస్తుంది. అయితే ఒకప్పటి రచనలు, వాచకాలు ఆనాటి వ్యవహారిక భాషలో లేకపోవడం, ఎక్కువగా గ్రాంథికంలో ఉండటం.. అందులోనే భాషాబోధన జరుగుతుండటం వల్ల తెలుగుపై ఆసక్తి ఉన్నా నేర్చుకునేందుకు ముందుకొచ్చేవారు గగనమనే చెప్పాలి. అప్పటి విద్యావేత్తల్లో సృజనాత్మక శక్తి ఉన్నా వ్యాకరణ దోషాలకు భయపడి కలం పట్టేందుకు సాహసించేవారు కారు. మాతృభాషపై ఎనలేని మమకారం ఉన్నా నేర్చుకోవడం కష్టసాధ్యం కావడంతో దూరమవుతూ వచ్చారు. అలాంటి పరిస్థితుల్లో వ్యవహారిక భాషావాదాన్ని తట్టిలేపిన భాషోద్యమనేత గిడుగు రామ్మూర్తి.

భాషాభివృద్ధికి శ్రీకారం

వ్యవహారిక భాషా పితామహుడైన గిడుగు 1863 సంవత్సరం ఆగస్టు 29న వెంకమ్మ, వీరరాజు దంపతులకు జన్మించారు. బాల్యంలోనే తండ్రి ఉద్యోగరీత్యా విజయనగరం జిల్లాకు వలస వెళ్లడంతో ఆ జిల్లావాసిగా గుర్తింపు పొందారు. విద్యాభ్యాసం పూర్తయిన వెంటనే భాషోద్యమానికి పర్లాకిమిడి రాజా గారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా అడుగు పెట్టారు. ఓవైపు ఉన్నత చదువులు అభ్యసిస్తూ చుట్టుపక్కల నివసించే 'సవర' జాతి ప్రజలతో పరిచయాన్ని పెంచుకుని సవరభాషలో వాచకాలు, నిఘంటువులు తయారుచేశారు. అక్షరానికి దూరంగా దయనీయ జీవితాలను అనుభవిస్తున్న వీరికి అక్షరాలు నేర్పించి విద్యావంతులను చేయడం కోసం అప్పటి పాలకులైన బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన పోరాటపటిమకు జేజేలు పలుకుతూ 'రావుసాహెబ్' బిరుదుతో సత్కరించింది.

భాషా ప్రయోగంతో జీవం

భాషకు జీవం పోసిన గిడుగు భాషలోని సరళత్వాన్ని, మాధుర్యాన్ని బయట ప్రపంచానికి చూపారు. అప్పటివరకు మహా ఉద్దండుల వద్దనే ఉండిపోయిన అమ్మభాష కమ్మదనం దశదిశగా వ్యాపించింది. ఆధునిక సాహితీ యజ్ఞంతో వాడుకలో అనేక ప్రయోగాలు చేసి, తెలుగుజాతికి మార్గనిర్దేశం చేసిన ఆయన పుట్టిన రోజును తెలుగుభాషా దినోత్సవంగా సంబరాలు చేసుకోవడం యావత్తు తెలుగు ప్రజలకు గర్వకారణమనే చెప్పాలి. ఇలా తెలుగు భాషకు పునరుజ్జీవం చేసిన గిడుగు రామ్మూర్తి 1940 జనవరి 20వ తేదీన పరమపదించారు.

పాలనాధికారుల అభిమానం.. అమోఘం

సంప్రదాయాలకు ఆరోఖ్యరాజ్.. మాతృభాషకు రవిచంద్ర పెద్దపీట

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే : మాతృభాషపై మమకారంతో తెలుగులోనే పాలన జరపాలని పట్టుబట్టి జిల్లాపాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు ఆనాటి పాలనాధికారులు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరగాలని జిల్లా యంత్రాగాన్ని పరుగులు పెట్టించి ప్రజలు, ప్రభుత్వం, భాషాసంఘం వారిచే శభాష్ అనిపించుకున్నారు ఆ ఐఏఎస్ అధికారులు. వీరిలో మనరాష్ట్రానికి చెందిన ముద్దాడ రవిచంద్ర కాగా మరొకరు పక్క రాష్ట్రం తమిళనాడుకు చెందిన వ్యక్తి సాల్మన్ ఆరోఖ్యరాజ్. అచ్చతెనుగుపై మమకారంతో సామాన్యుడికి అర్థమయ్యే భాష, అందరూ మాట్లాడుకునే భాషలోనే పాలనకు శ్రీకారం చుట్టి తనదైన శైలితో జిల్లా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారు. జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో తెలుగుపాలన ఏవిధంగా చేపడుతున్నారో తెలుసుకోవడానికి నెలవారీ నివేదికలను ప్రతినెలా 5వ తేదీలోగా జిల్లాకేంద్రానికి తెప్పించుకుని, పాలనలో వెనుకబడిన శాఖలకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇచ్చి అధికార భాష చట్టాన్ని తప్పకుండా అమలు చేశారు శ్రీకాకుళానికి చెందిన రవిచంద్ర. తెలుగు సంప్రదాయ వస్త్రధారణను అమలు చేసి ఆయన స్వయంగా అదేవిధంగా కార్యాలయాలకు వచ్చి తెలుగుదనంలో ఉన్న ఔన్నత్యాన్ని చాటిచెప్పారు తమిళనాడు రాష్ట్రం వేళంగానికి చెందిన సాల్మన్ ఆరోఖ్యరాజ్.

'తెలుగు'కు అంతర్జాల వెలుగు

◗ భాషే 'యువశ్రీ' శ్వాస ◗ అంతర్జాలంలో అమ్మభాష మాధుర్యం



అంతర్జాలంలో యువశ్రీ మురళి ఆవిష్కరించిన 'తెలుగుతల్లి.కామ్'

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే : ప్రపంచీకరణలో భాగంగా.. సమాచార సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతూ ముందుకెళ్తోంది. విశ్వాన్నంతటిని తనలో ఇముడ్చుకున్న సాంకేతిక భాండాగారమైన అంతర్జాలంలోనూ, అమ్మభాషకు అగ్రతాంబూలం ఇస్తూ భాషే శ్వాసగా భాషాభివృద్ధికి తనవంతు బాధ్యతతో కూడిన భాగస్వామ్యంతో అక్షర పోరాటం చేస్తున్నారు శ్రీకాళహస్తి ప్రాంతవాసి యువశ్రీ మురళి. అంతర్జాలం ద్వారా భాషాభివృద్ధికి శ్రీకారం చుట్టాలని భావించి.. 'జై తెలుగుతల్లి.కామ్' పేరుతో యువశ్రీ మురళి తెలుగు పుటను ఆవిష్కరింపజేశారు. తెలుగుతల్లి కీర్తి అజరామరం కావాలని, దశదిశలా విస్తరించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో పాటు.. భాషోద్యమంలో నిర్విరామంగా కృషి చేస్తున్న భాషా సారథులను, కవులు, రచయితలు, వారి ఛాయాచిత్రాలు, శతక పద్యాలు, తెలుగుభాషలో సూక్తులు, భాషాభిమానులందరినీ పరిచయం చేస్తూ.. అంతర్జాలంలోనూ అమ్మభాష ఘన కీర్తిని చాటుతూ అందరి మన్ననలను అందుకుంటున్నారు.

భావితరాలకు అందించాలి..



మూడువేల సంవత్సరాల ప్రాచీన సాహిత్య సంపదలతో చరిత్రను చాటుకున్న తెలుగుభాష వారసత్వ సంపదను భావితరాలకు అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. ప్రతి తెలుగువారు తమవంతు బాధ్యతగా గుర్తించగలిగితే చాలు. భాషాభివృద్ధి ఊహకందని విధంగా ముందుకెళ్లే అవకాశముంది. జాతి మనుగడకు ఆ జాతి మాతృభాషే జీవం. మన సంస్కృతి, సంప్రదాయాలకు సజీవ ప్రతిరూపమే భాష. వ్యక్తికి వ్యక్తికి మధ్య భావ వినిమయానికి భాషే ప్రధాన అవసరం. అందుకోసమే తెలుగుతల్లి.కామ్‌ను సిద్ధం చేశా.

- యువశ్రీ మురళి, భాషోద్యమనేత, ధూర్జటి రసజ్ఞ సమాఖ్య

మధురమైనది మన తెలుగు భాష



సజీవ భాష నా తెలుగు భాష
అమ్మ బడిలో నేర్చు
గోరుముద్దల భాష!
పసికూనల చివురు పలుకుల
పసందైన భాష!
మురిపాల చిన్నారుల
ముద్దు పలుకుల భాష!
ద్రావిడ భాషాబ్ధి చిలకగా వచ్చిన
అజంత అమృతంబు భాష!
నన్నయ్య కలముతో
నడకనేర్చిన భాష!
తిక్కనార్యునిచే తియ్యటి
మాధుర్యమొందిన భాష!
ఎర్రనార్యుని యెదను గెలిచిన భాష!
సమరాంగుని కొలువులో
సుధలు కురిసిన భాష!
చేమకూర వేంకటకవిచే
చమత్కార విన్యాసం చేసిన భాష!
మొల్ల రామాయణంలో
మోదమొందిన భాష!
అన్నమయ్య పదాల్లో
సంకీర్తన పొందిన
సంగీత సజీవ భాష!
అలసిన కష్టజీవులకు
జానపద గీతాలతో
మైమరపించెడి భాష!
చలన చిత్రాలలో
చిందులేయించెడి చక్కని భాష!
ఆధునిక కవులచే
అమరత్వం పొందిన కమ్మనైన భాష!
భారతమాతకు
జేజేలు పలికిన
దేశభాషలందు లెస్స పలికిన
భాష నా తెలుగుభాష!
పిడుగులు పడినా విడువక
గిడుగుచే పెంపొసంగిన
సంజీవి భాష నా తెలుగుభాష!

- బ్రహ్మానంద, తెలుగు పండితులు, మూలతిమ్మేపల్లె, బైరెడ్డిపల్లె మండలం



అష్టదిగ్గజ కవుల్లో ఒకరైన మహాకవి ధూర్జటి



తెలుగుభాషకు ప్రాచీనహోదా కల్పించాలంటూ నిరాహారదీక్షలు చేసిన టాస్ అధ్యక్షుడు పల్లమాల సుధీర్ (పాతచిత్రం)



ముక్కంటి ఆలయ ఆవరణలోని ధూర్జటి సాహితీ కళాపీఠం ట్రస్టు కార్యాలయం

'మేము సైతం'..

★ 'తెలుగు'పై మమకారం ★ భాషోద్యమానికి శ్రీకారం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే : ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళావేదిక అష్టదిగ్గజ కవుల్లో ఒక్కరైన ధూర్జటి అంటే తొలుత గుర్తొచ్చేది శ్రీకాళహస్తినే. ఆయన పేరిట భాషోద్యమమే ఊపిరిగా ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళావేదిక పేరిట 2010 ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం రోజున పురుడుపోసుకుంది. గత ఏడాది తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లగడపాటి భాస్కరరావు, యువశ్రీ మురళితో పాటు పలువురు భాషోద్యమ సేన సంయుక్త సహకారంతో శతాధిక కవి సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.

తెలుగు అభివృద్ధి సమూహం (టాస్) : భాష కోసం పరితపించే సంస్థల్లో.. తనకంటూ ప్రత్యేక భాగస్వామ్యాన్ని చాటుకున్న సంస్థ ఇది. తెలుగు భాషకు ప్రాచీనహోదా కల్పించేందుకు మహాత్ముని విగ్రహం వద్ద సంస్థ వ్యవస్థాపకులు పల్లమాల సుధీర్ మరింతమంది భాషాభిమానులతో కలిసి పట్టణంలోని భిక్షాల గాలిగోపురం వద్ద నిరసన దీక్షలకు శ్రీకారం చుట్టారు. భాష కోసం, భాష పూర్వ వైభవం కోసం ఆయన చేసిన కృషి అనిర్వచనీయమనే చెప్పాలి.

'ముక్కంటి'.. భాగస్వామ్యం : తెలుగు భాషాభివృద్ధికి ముక్కంటి ఆలయ అధికారులు ఆలయ ఆవరణలో ఆలయానికి అనుబంధంగా 'ధూర్జటి సాహితీ కళాపీఠం ట్రస్టు'ను ఏర్పాటుచేశారు. ప్రధానంగా వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది. వారికి సభ్యులు వేమన, సుమతి శతకాలతో పాటు ధూర్జటి శతకంలోని మరిన్ని పద్యాలను భావంతోపాటు పిల్లలకు నేర్పిస్తున్నారు.

ఒళ్లు గగుర్పొడిచే 'విన్యాసాలు'.. అచ్చెరువొందే 'ఆట'తీరు.. 'గురి'పెట్టి కొడితే ఇట్టే 'గోల్ఫ్' అయ్యే వైనం.. పరుగు మొదలెడితే రికార్డు బ్రేకే.. ఇలా ఎవరికివారు తమతమ రంగాల్లో చక్కగా రాణిస్తున్నారు..కేవలం జిల్లాకే పరిమితం కాలేదు.. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తామేమిటో.. తమ జిల్లా సత్తా ఏమిటనేది చూపారు.. అందరి లక్ష్యం బంగారు పతకమే.. నిరంతర శ్రమ..అకుంఠిత దీక్ష..మొక్కవోని పట్టుదల..అపజయాలు ఎదురయినా వెనక్కు తగ్గని వైనం..వెరసి చిత్తూరు జిల్లా ఖ్యాతిని ద్విగుణీకృతం చేశారా క్రీడారత్నాలు..వారికి అభినందనలతో పనిలేదు..గెలుపే లక్ష్యం..పతక సాధనే ధ్యేయంగా ముందుకు అడుగిడారు.. అంది వచ్చిన ప్రోత్సాహం..అందుబాటులో ఉన్న వనరులను అన్నిటినీ సద్వినియోగం చేసుకుని అప్రతిహతంగా దూసుకెళ్తున్నారీ క్రీడాకిశోరాలు..తద్వారా జిల్లా క్రీడా ముఖచిత్రంలో ఆణిముత్యాలుగా మెరిశారు..దేశవిదేశాల్లో తమ సత్తా చాటడమేకాక.. జిల్లా పేరుప్రఖ్యాతులను ద్విగుణీకృతం చేసిన జిల్లాకు చెందిన పలురంగాల క్రీడాకారులపై 'జాతీయ క్రీడాదినోత్సవం' సందర్భంగా 'ఈనాడు' అందిస్తోన్న ప్రత్యేక కథనం. - న్యూస్‌టుడే, తిరుపతి (క్రీడలు)



ఆటాడేశారు..

● పల్లె నుంచి విదేశాలకు.. ● పతకాలు మిలమిల.. ● నేడు 'జాతీయ క్రీడాదినోత్సవం'

పల్లెసీమల నుంచి వచ్చినంత మాత్రాన వెనక్కుతగ్గేది లేదని నిరూపించారీ యువతి. చిత్తూరు జిల్లా యర్రావారిపాళ్యం మండలం ఎనమలవారిపల్లెకు చెందిన గ్రామీణ స్థాయి క్రీడాకారిణి **ఇ.రజిని**. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటరాజ సహకారంతో హాకీలో ఓనమాలు మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. అప్పటినుంచి ఇప్పటివరకు క్రీడలే దైవంగా భావించి స్వశక్తితో ముందుకు సాగారు. దీనికితోడు అందివచ్చిన తల్లి తులసి ప్రోత్సాహంతో నేడు దేశ మహిళా హాకీజట్టు గోల్‌కీపర్‌గా ఎదిగారు. అంతర్జాతీయ స్థాయిలో జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తూ జాతీయ పతాకను రెపరెపలాడిస్తున్నారు. రియో ఒలింపిక్స్‌లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన ఈ వర్ధమాన క్రీడాకారిణి ఇప్పటివరకు 75అంతర్జాతీయ వేదికలపై.. తన సత్తా చాటారు. అంతేకాకుండా.. 28అంతర్జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని తానేమిటో నిరూపించారు. వచ్చే నెల అయిదో తేదీన నెదర్‌ల్యాండ్స్‌లో జరగనున్న హాకీ టోర్నమెంటులో పాల్గొనేందుకు బెంగళూరులో క్రీడా శిబిరంలో చురుగ్గా సాధన చేస్తున్నారు. 2013 ఆసియా మహిళా హాకీ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో ఉత్తమ గోల్‌కీపర్‌గా అవార్డు అందుకుని అందరి ప్రశంసలు పొందారు



ఇ.రజిని

బాల్ ఆయన కోర్టులోనే..

ఆయన బాల్ గురిచూసి కొడితే ప్రత్యర్థికి చుక్కలు కనిపించాల్సిందే. ఆయనా గ్రామీణ ప్రాంతం నుంచి మెరిసిన ఆణిముత్యమే. బంగారుపాళ్యంకు చెందిన **ఎం.తులసిరెడ్డి** వాలీబాల్ క్రీడాకారుడు. అంతర్జాతీయ స్థాయిలో రాణించి తన సత్తా చాటి జిల్లా క్రీడాచిత్రంలో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వాలీబాల్ జట్టు ఎంపిక కమిటీ సభ్యుడిగా, జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ వాలీబాల్ క్రీడాభివృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారు. 1996లో ఇరాన్‌లో జరిగిన ఫజర్ అంతర్జాతీయ టోర్నీలో, పాకిస్తాన్‌లోని ఇస్లామా బాద్‌లో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ టోర్నమెంటులో రజత పతకం కైవసం చేసుకున్నారు. ఉత్తర కొరియాలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌ల్లో బంగారు పతకాన్ని సాధించారు. సీనియర్ ఏషియన్ ఛాంపియన్‌షిప్, దోహా, దుబాయిలో బంగారు పతకం, నేపాల్‌లో రజత పతకాన్ని సునాయాసంగా గెల్చుకున్నారు. మొత్తం 13అంతర్జాతీయ టోర్నమెంట్‌లలో రాష్ట్ర, దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశారు. తద్వారా ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. దేశవిదేశాల్లో ఆయన చూపిన ప్రతిభకు గుర్తింపుగా ప్రభుత్వం తిరుపతిలో నివాస గృహ నిర్మాణం కోసం ప్రత్యేకంగా స్థలాన్ని ఇస్మాని హామీ ఇచ్చి దశాబ్ద కాలమైనా అదినేటి వరకు అడుగు ముందుకు పడలేదు. స్థలాన్ని నేటికీ కేటాయించనేలేదు. ఈ ఒక్కటిచాలు క్రీడాకారులకు జిల్లా అధికార యంత్రాంగం ఇస్తున్న గౌరవం ఏపాటిదని చెప్పేందుకు. అయినా అవేమీ పట్టించుకోకుండా ఆయన తనవంతుగా క్రీడారంగాభివృద్ధికి సహకరిస్తునే ఉన్నారు.



గిన్నిస్ సరసన దేవిశ్రీ..



లింబో స్కేటింగ్‌లో గిన్నిస్ బుక్ ప్రపంచ రికార్డు సాధనలో **డాక్టరు జి.దేవీశ్రీప్రసాద్** దూసుకుపోతున్నాడు. ఆరేళ్ల వయసునుంచే తండ్రి లోకనాథబాబు ప్రోత్సాహం అందివచ్చింది. అంతే వెనుదిరిగి చూసుకోలేదు. లింబో స్కేటింగ్, యోగా, స్కేటింగ్ ఎంచుకున్నాడు. ప్రస్తుతం పట్టుమని పదేళ్లు లేవు. ప్రపంచ గిన్నిస్ బుక్‌లో తన పేరును చిరస్థాయిగా నిలుపుకోవాలనే లక్ష్యంతో డాక్టరు దేవీశ్రీ ఈ నెల 31న రికార్డు నమోదు చేసేందుకు సన్నద్ధమయ్యాడు. రాష్ట్ర క్రీడాపాధికార సంస్థ, విజయవాడ, రాధాకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త సహకారంతో రికార్డు నమోదుకు రంగంలోకి దిగాడు. 60 డస్టర్ కార్లకింద లింబో స్కేటింగ్‌తో ముందుకు, వెనక్కు వెళ్లడం.. 145మీటర్లు బార్ల(కమ్ములు) కింద తగులకుండా ముందుకు వెళ్లడం, 60మీటర్ల దూరానికి పైగా వెనక్కు రావడంపై రికార్డు సృష్టించి తన పేరు నమోదుచేసుకోనున్నాడు.



స్కేటింగ్ చేస్తున్న దేవిశ్రీప్రసాద్

ఎల్లలు దాటిన ప్రతిభ..

ఆమె బ్యాడ్మింటన్ బ్యాటు పట్టుకుంటే పతకం సాధించి తీరాల్సిందే. సునాయాసంగా బ్యాట్ తిప్పుతూ.. అలవోకగా పతకాన్ని చేజిక్కించుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనం. తిరుపతికి చెందిన **ఆర్.జమునారాణి,** అక్క లీలాలక్ష్మీ చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి చూపారు. తండ్రి ఆర్. సత్యనారాయణశెట్టి కరాటే, తైక్వాండోలో వీరికి శిక్షణ ఇప్పించారు. అంతేకాకుండా ఎంతో పట్టుదలతో బ్యాడ్మింటన్‌పై దృష్టిసారించారు జమునారాణి. వీరి ఆటతీరును చూసేందుకు స్వయంగా పీవీసింధు తిరుపతికి విచ్చేశారంటే వీరి ప్రతిభ ఏపాటిదనేది వేరే చెప్పనక్కర్లేదు. అంతేకాదు.. వీరితోబాటు సింధు సైతం స్వయంగా సాధన చేసిన సందర్భాలూ లేకపోలేదు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2015 గ్వాలియర్‌లో జరిగిన అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని వర్సిటీ చరిత్రలోనే ప్రథమంగా రజత పతకం సాధించారు. తద్వారా వర్సిటీకి ఎనలేని ఖ్యాతి గడించిం పెట్టింది. రష్యాలో జరిగిన అంతర దేశ విశ్వవిద్యాలయాల బ్యాడ్మింటన్ టోర్నమెం టులో ఎస్వీయూ తరపున ప్రాతినిధ్యం వహించారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో జరిగిన బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లలో రాణించి తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలన్నదే లక్ష్యంగా నిరంతరం నిరాటంకంగా శ్రమిస్తున్నారు.



ఆర్. జమునా రాణి



ఆర్. నవశక్తి →

ఒలంపిక్ సాధనే లక్ష్యంగా..

సరికొత్త రికార్డులు నమోదు చేయాలనే ఉత్సాహం.. తల్లి ఇందు ప్రోత్సాహంతో ఈత, కరాటే, డ్రైవింగ్, స్కేటింగ్, హార్స్ రైడింగ్ విభిన్న క్రీడల్లో అద్భుతాలు చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు నమోదు చేసుకున్నారు ఆర్. నవశక్తి. దేశం తరపున ఒలింపిక్ గేమ్స్‌లో పతకం సాధించాలనే లక్ష్యంతో తైక్వాండో కరాటేను సాధన చేస్తూ సన్నద్ధమవుతున్నారు. 2009లో న్యూఢిల్లీలో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ నుంచి జాతీయ అవార్డు.. నాటి సీఎం వైఎస్ నుంచి బెస్ట్ చైల్డ్ అవార్డు సొంతం చేసుకున్నారు. పిట్టకొంచెం కూత ఘనం అన్నట్లు.. పట్టుమని రెండున్నరేళ్ల ప్రాయంలోనే కృష్ణానదిని ఎదురీది లిమ్కా బుక్ రికార్డు నమోదుచేసి జిల్లా పేరును మరింత ఇనుమడింపజేశారు.



ఎస్.ఆంజనేయులు నాయుడు

ప్రత్యర్థుల గుండెల్లో పరుగు..

అంతర్జాతీయ అథ్లెటిక్స్‌లో రాణించిన **ఎస్.ఆంజనేయులు నాయుడు** స్వస్థలం చిత్తూరు జిల్లా. అథ్లెటిక్స్ ట్రాక్ హర్డిల్స్ 110మీటర్ల పరుగులో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు ఆయన. నిరంతర శ్రమతో ముందుకు సాగారు. 1991 టోక్యోలో జరిగిన ఏషియన్ అథ్లెటిక్ మీట్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించారు. ప్రపంచ రైల్వే విభాగంలో ఈస్ట్ జర్మనీ, కువైట్‌లో నిర్వహించిన అథ్లెటిక్ ఈవెంట్స్‌లో చక్కటి ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. 1979 నుంచి 1987వరకు 110మీటర్ల హర్డిల్స్‌లో జాతీయ ఛాంపియన్‌గా నిలిచి 43 సెకన్ల రికార్డు నమోదుచేశారు. పూణెలో జరిగిన అఖిల భారత పోలీసు మీట్‌లో దక్షిణ మధ్య రైల్వే తరపున పాల్గొని పతకం సంపాదించారు.

ఎందరో మరెందరో..

ఆయా క్రీడల్లో జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్న వారిలో పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులూ ఉన్నారు. సాధారణ సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు పతకాలు సాధించినవారు ఈ జిల్లా సొంతం. కేవలం విధి నిర్వహణలోనేకాక.. అటు క్రీడల్లోనూ తమదైన శైలిలో రాణిస్తున్నారు. ఇటీవలే ఎస్పీ చిత్తూరు డీఎస్పీ రామ్ కుమార్ అమెరికాలో తనదైనశైలిలో ప్రతిభ కనపరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుని అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇక.. టాస్క్‌ఫోర్స్ డీఐజీ డాక్టర్ మాగంటి కాంతారావు.. తితిదే తిరుమల జేఈవో శ్రీనివాసరాజు.. ఇలా ఎందరో మరెందరో తమవంతుగా క్రీడారంగాభివృద్ధికి మేముసైతం అంటూ ముందుకు అడుగిడుతూ జిల్లా క్రీడాముఖచిత్రంలో అలరారుతున్నారు.

'క్రీడా' ఖిల్లా..

న్యూస్‌టుడే, తిరుపతి(క్రీడలు) : జిల్లాలోని 14నియోజక వర్గాలు క్రీడా కేంద్రాలుగా అభివృద్ధి చెందుతున్నాయి. తిరుపతిలో శ్రీనివాస క్రీడా సముదాయం, చిత్తూరులో ఇండోర్, ఔట్‌డోర్ క్రీడా సముదాయాలు ఉన్నాయి. క్రీడా వికాస కేంద్రాలు(కేవీకే) శ్రీకాళహస్తి, నగిరి, సత్యవేడు, పలమనేరులో పూర్తికావస్తు న్నాయి. తిరుపతిలో ఉన్న శ్రీనివాస క్రీడా సముదాయం అభివృద్ధికి ఇటీవలే రాష్ట్ర క్రీడాపాధికార సంస్థ రూ. 96లక్షల నిధులు కేటాయించింది. కుప్పంలో అధునాతన క్రీడా సముదాయంలో ఇండోర్ హాల్, 200మీటర్ల అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ మైదానం అందిరానున్నాయి. కురబల కోటలో క్రీడా వికాస కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 2. 1కోట్లు మంజూరుచేసింది.

హై ఆల్టిట్యూడ్ శిక్షణా కేంద్రం.. హార్సిలీహిల్స్‌లో క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు మూడెకరాల స్థలాన్ని గుర్తించారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన క్రీడా శిక్షణా కేంద్రాన్ని నిర్మించనుంది. ఇది జిల్లాకు గొప్ప వరం. మరోవైపున.. క్రీడా వికాస కేంద్రాలకు విద్యుత్తు సమస్యలు లేకుండా చూడటానికి 200 కేవీ సామర్థ్యం ఉన్న సౌర విద్యుత్తు పరికరాలు ఏర్పాటుచేయనున్నారు.

శిక్షకులు కరవు.. అన్నీఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది శిక్షకుల పరిస్థితి. జిల్లాలో క్రీడాభివృద్ధి అధికారి, ఖోఖో, కబడ్డీ, ఫుట్‌బాల్, హాకీ, టెన్నిస్న్, అథ్లెటిక్స్ శిక్షకులు చిత్తూరు ప్రధాన క్రీడాసముదాయంలో ఉన్నారు. తిరుపతిలోని తారకరామ మైదానం అభివృద్ధికి ఇటీవలే సీఎం రూ. 6కోట్లు ప్రకటించారు. అయితే శ్రీవేంకటేశ్వర ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడామైదానం కుంచించుకుపోతున్నా పట్టించుకున్నవారేలేరు.

కలగా.. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం: ఆంధ్రా క్రికెట్ సంఘం తిరుపతిలో నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బీసీసీఐ సౌజన్యంతో అంతర్జాతీయ స్టేడయం నిర్మించాలని ప్రణాళిక సిద్ధం చేసింది. స్థలాన్ని కేటాయించినా అది నేటికీ కలగానే మిగిలింది. నాలుగేళ్లు గడుస్తున్నా.. రూ. 35 కోట్లు అందించేందుకు బీసీసీఐ ముందుకొచ్చినా ఫలితం శూన్యం. ఇలా అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తే జిల్లా క్రీడా రంగ ముఖచిత్రం నూతన రూపు దాల్చుకునే అవకాశం ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత జిల్లా న్యాయమూర్తి గుర్రప్ప

ఒకటి నుంచి పచ్చికాపల్లం మహాభారతం


ప్రత్యేక అధికారిని నియమించాలని కమిటీ వినతి

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: పచ్చికాపల్లం మహాభారతం ఉత్సవాలు సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్నట్లు మహాభారత పోరాట సంఘీభావ కమిటీ అధ్యక్షుడు, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి గుర్రప్ప పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పచ్చికాపల్లం మహాభారతంలో దళితులకు ఎట్టకేలకు ప్రవేశం కల్పిస్తూ ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకుని ఆచరణలో పెట్టడం హర్షణీయమన్నారు. మహాభారతం ఉత్సవాలు సజావుగా సాగేందుకు.. ప్రజలందరికీ ఆమోద యోగ్యమైన రీతిన నిర్వహించేందుకు.. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా జిల్లా అధికారులు చొరవ చూపాలని కోరారు. మహాభారత ఉత్సవాల నిర్వహణకు ధర్మకర్తల మండలిలో ఒప్పందం మేరకు దళితులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంత పరిధిలోని 47గ్రామాల ప్రజలు, 19 దళిత వాడలకు చెందిన ప్రజలు స్వేచ్ఛగా, శాంతియుతంగా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాభారతం జరిగే ప్రాంతాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం తగు నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సభ్యులు అంజయ్య, నాగరాజు, బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ధనబలంతోనే తెదేపా గెలుపు: భూమన

2019లో అధికారం వైకాపాదే

కృష్ణదేవరాయకూడలి(తిరుపతి), న్యూస్‌టుడే: నంద్యాల ఉపఎన్నికల్లో తెదేపా ధన, అధికార బలంతోనే గెలుపొందిందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. తిరుపతి నగరంలో సోమవారం వైకాపా ప్రకటించిన నవరత్నాలపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో తెదేపా గెలుపొందడానికి సీఎం చంద్రబాబు దమననీతిని అనుసరించారన్నారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ, ప్రజాధనాన్ని ప్రజలపైకి వెదజల్లడం ద్వారా గెలుపొందారన్నారు. తెదేపా గెలుపును, వైకాపా ఓటమిని చూసుకుని కార్యకర్తలు, నాయకులు అధైర్యపడొద్దని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ధైర్యం నూరిపోశారు. ఈ ఎన్నిక తరువాత వైకాపా దుకాణం మూసేస్తుందని, పార్టీని వేరే పార్టీలో కలిపేస్తారనే ప్రచారం జరుగుతోందని.. ఎవరూ ఈ ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. ఎన్నికల ఫలితాలను పార్టీ ఇప్పటికే ఊహించిందని, కార్యకర్తల్లో మనోబలాన్ని పెంచేందుకే నవరత్నాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తిరుపతిలో జరుగుతున్న కార్యకర్తల సమావేశాన్నే అందరూ చూస్తున్నారని, ఎన్నికల ఫలితాలు వైకాపా కార్యకర్తలపై, నాయకులపై ఏమాత్రం ప్రభావం చూపలేదనే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. కేవలం ఏడాదిన్నర పదవికోసం జరిగిన ఎన్నికను కాకుండా, 2019లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలే అందరి ధ్యేయం కావాలని కార్యకర్తలకు సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుకోసమే తమ పార్టీ అధ్యక్షుడు నవరత్నాల పేరుతో తొమ్మిది పథకాలను ప్రకటించారని, ఈ పథకాలను గడపగడకు తీసుకుపోవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రజలు తమవైపే ఉన్నారనేందుకు, పార్టీ సభ్యత్వం తీసుకున్నవారికి అండగా ఉంటుందనేందుకు చిహ్నంగా 'రాజన్నకు గుర్తుగా.. జగనన్నకు తోడుగా' నినాదంతో ప్రత్యేకంగా రూపొందించిన స్టిక్కర్లను అతికించాలన్నారు. ఆ స్టిక్కర్లను వచ్చే ఎన్నికలవరకు అలానే ఉండేలా చూడాలని, ఒకవేళ తీసేస్తే ఇళ్ల యజమానుల ఇష్టమన్నారు. అక్టోబరు 26 నుంచి జగన్ నిర్వహించే పాదయాత్రకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మమత, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకుడు ఎస్. కె. బాబు, నగర పార్టీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కుసుమ, యువజన విభాగ నాయకుడు భూమన అభినయ్‌రెడ్డి, బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మీపతి, నాయకులు సిద్దారెడ్డి, ఎమ్. వి. ఎస్. మణి, హనుమంతునాయక్, ఇమామ్, ఖాదరి, పునీత, గీత తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి

పెళ్లి కావడంలేదని వ్యక్తి ఆత్మహత్య

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: పెళ్లి కాలేదన్న బెంగతో తమిళనాడు వాసి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన బంగారుపాళ్యంలోని మేదరవీధిలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు... తమిళనాడు రాష్ట్రం సేలానికి చెందిన శంకర్(40) కొంతకాలంగా బంగారుపాళ్యంలోని మేదరవీధిలోని ఓ అద్దెగృహంలో నివాసం ఉంటున్నాడు. ఇతను మొగిలి సమీపంలోని పరిశ్రమలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అతడికి వివాహం కోసం కొంత కాలంగా సంబంధాలు చూశారు. కానీ కుదరలేదు. మస్తాపానికి గురై ఆదివారం రాత్రి నివాసం ఉన్న గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని బంగారుపాళ్యం వైద్యవిధానపరిషత్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విన్నవిద్దామని వచ్చి.. మృత్యు ఒడిలోకి

ఏడు పదులు దాటిన వృద్ధాప్యం. తన గోడు వెల్లబోసుకుందామని ఆశతో జిల్లా సచివాలయానికి వచ్చాడు. ఆవరణలోని చెట్టు కింద కూర్చొని ఉండగా.. మృత్యువు ఒడిలోకి జారిపోయాడు. సచివాలయ అధికారుల సమాచారం మేరకు.. గంగవరం మండలం ధనరాజ్‌పల్లె గ్రామపంచాయతీ ఉల్లికుంట గ్రామానికి చెందిన వెంకటప్ప (75), మరో వృద్ధుడితో కలిసి సోమవారం జిల్లా సచివాలయానికి వచ్చారు. మధ్యాహ్నం 2-15 గంటలకు వృద్ధుడు అస్వస్థతకు గురై అక్కడే ఉన్న చిన్నబండపై పడిపోయాడు. 108 సిబ్బంది వచ్చి పరీక్షించగా అప్పటికే మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

- చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే



జిల్లా సచివాలయం వద్ద మృతిచెందిన వృద్ధుడు వెంకటప్ప

బావిలో పడి బాలుడి మృతి

చెక్కునత్తం (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే: కాళ్లు కడుక్కునేందుకు బావిలోకి దిగిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కేంద్రంలో సోమవారం ఈ దుర్ఘటన జరిగింది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సిద్ధప్ప కుమారుడు సంతూరప్ప (15) మధ్యాహ్నం గ్రామ సమీపంలోని బావిలో కాళ్లు కడుక్కునేందుకు దిగాడు. ఈ క్రమంలో కాలుజారి బావిలో పడటంతో నీటిలో మునిగిపోయి మృతి చెందాడు. సమాచారం అందుకుని హుటాహుటిన అక్కడికి చేరుకుని బయటకు తీసేలోపే అతను మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజుంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా,** 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక **మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,**10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్. డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: **ఇద్దరమ్మాయిలతో,** 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **బుజ్జిగాడు.**

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **నీకు నేను నాకు నువ్వు,** **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.



60 సంవత్సరాల క్రితం కాణిపాకం వినాయకుని బ్రహ్మోత్సవాల సందర్భంగా శేషవాహన సేవ నిర్వహిస్తున్న దృశ్యం





గత ఏడాది నిర్వహించిన శేషవాహన సేవ

వినాయక.. నాట్యహారిక..

దీపాల కాంతుల్లో దివ్యస్వరూపా.. మరుమల్లె పూలల్లో మంగళరూపా..!

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజున సోమవారం రాత్రి స్వామివారు సిద్ధిబుద్ధి సమేతంగా మూషిక వాహనంపై విహరించారు. భక్తులను తన్మయత్వంలో ముంచెత్తారు. ఏకదంతుడికి ప్రియమైన మూషికంపై అధిరోహించి పురవీధుల్లో ఊరేగుతూ... భక్తుల విన్నపాలు ఆలకించారు. కాణిపాకం, తిరువణంపల్లె, అగరంపల్లె, పట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లెలకు చెందిన విశ్వకర్మ వంశస్థులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఉదయం స్వామివారి మూలవిగ్రహానికి అభిషేకం నిర్వహించారు. చందనాలంకరణ చేపట్టారు. ధూపదీప, నైవేద్యాలు సమర్పించి... భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. రాత్రి సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి వారి ఉత్సవమూర్తికి అలంకార మండపంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. మూషిక వాహనంపై అధిష్ఠింప చేసి కాణిపాకం పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఈవో పెనుమాక పూర్ణచంద్రరావు, ఏసీ వెంకటేష్, ఏఈవో కేశవరావు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్లు రమేష్, మల్లికార్జున, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు చిన్న, పెద్ద శేషవాహన సేవలు

స్వామివారికి మంగళవారం ఉదయం చిన్నశేష, రాత్రి పెద్ద శేష వాహన సేవ నిర్వహించనున్నారు. 108 కలశాల క్షీరంతో అలంకార మండపంలో అభిషేకం నిర్వహించనున్నారు. శేష వాహన సేవను తిలకించడం వల్ల కష్టాలు తొలగి, సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

గౌరీ పుత్రా.. కరిగాత్రా.. ముల్లోక మిత్రా..
శివ కుమారా.. షణ్ముఖ సోదరా
నువ్వు వేగమే రావయ్యా...
చింతలు బాపే.. చిరుమందహాసా..
కరుణించే కమలహస్తా..
ముసిముసినవ్వుల మూషిక వాహనా..
నీవు బేగి రావయ్యా...
ఉండ్రాళ్ల దేవా.. ఉర్విజన దైవమా
ఊరువాడా ఆదుకోవా..
దీపాల కాంతుల్లో దివ్యతేజరూపా..
మరుమల్లె పూలల్లో మంగళస్వరూపా..
పరుగు పరుగున రావా
మాపై నీ కరుణ చూపు...

-న్యూస్‌టుడే, కాణిపాకం

బ్రహ్మోత్సవాల్లో 'ఈనాడు'

పగలు: అభిషేకం, 108 కలశాల క్షీరంతో ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకం

పగలు: చిన్న శేషవాహనం

రాత్రి: పెద్ద శేషవాహనం

ఉభయదారులు: కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టఇండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాలకు చెందిన కమ్మ వంశస్థులు

ఆస్థాన మండపంలో

- ఉదయం 10-12 గంటల వరకు మునస్వామి, గిరింపేట వారితో ధార్మికోపన్యాసం
- మధ్యాహ్నం 12-2 గంటల వరకు టి.గీత, భాగవతారిణి, పెద్ద తయ్యూరు వారితో హరికథ
- మధ్యాహ్నం 2-4 గంటల వరకు ఆకాష్‌కృష్ణ, చిత్తూరు, విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుపతి వారితో భక్తి గీతాలాపన
- సాయంత్రం 4-6 గంటల వరకు రామచంద్రమూర్తి, విజయవాడ వారితో భరతనాట్యం
- సాయంత్రం 6-8 గంటల వరకు ఎస్.లక్ష్మీ, గిరింపేట వారితో కూచిపూడి నృత్య ప్రదర్శన
- రాత్రి 8-11 గంటల వరకు వినాయక నాట్య కళామండలి, రేణిగుంట వారితో పౌరాణిక నాటక ప్రదర్శన
- రాత్రి 11-2 గంటల వరకు వినాయక సాంస్కృతిక సంఘం, వెంకటగిరి వారితో పౌరాణిక నాటక ప్రదర్శన



నృత్యమాలిక.. కాణిపాక వినాయక



కోలోకోలోయన్న కోలో.. గణపయ్య

బొజ్జగణపయ్య.. బ్రహ్మాండ వేడుక



ఇరుముడులు ఇవ్వవచ్చాం.. ఇష్టదేవా..

కాణిపాకం, న్యూస్‌టుడే: అయ్యప్ప దీక్షల తరహాలో.... కాణిపాకంలో ప్రవేశపెట్టిన 'గణేశ దీక్ష'కు విశేష స్పందన వస్తోంది. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో భక్తులు గణేశ దీక్షను చేపట్టి, ఇరుముడులను సమర్పించడానికి ఆలయానికి చేరుకొంటున్నారు. ఈ క్రమంలో సోమవారం వందలాది మంది భక్తులు స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇరుముడులను సమర్పించారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.



భక్తిశ్రద్ధలతో గణేశ ఇరుముడులు సమర్పించడానికి ఆలయానికి చేరుకుంటున్న దీక్షధారులు



సోమవారం ఉదయం పురవీధుల్లో ఊరేగుతూ కర్పూర హారతులందుకొంటున్న సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి

కాణిపాక వినాయకా.. అందుకో కర్పూర హారతి

కాణిపాకం, న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారు... కాణిపాకంలో ఊరేగుతూ భక్తులను అలరించారు. ఆదివారం రాత్రి జరిగిన నెమలి వాహన సేవ సందర్భంగా అలంకృతులైన సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి వారు మరోసారి సోమవారం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ క్రమంలో భాగంగా అలంకార మండపంలో ప్రత్యేక పూజలందుకొన్నారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి వారిని మంగళ వాయిద్యాల నడుమ కాణిపాకం పురవీధుల్లో ఊరేగించారు.

ఈశ్వర పుత్రా.. పట్టువస్త్రం సమర్పయామి..

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వామివారికి సోమవారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ పోతుగుంట గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు కలసి స్వామివారికి పట్టు వస్త్రాలను కాణిపాక ఆలయ ఈవో పెనుమాక పూర్ణచంద్రరావుకు అందించారు. స్వామివారి చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్, ఈవో, పాలకమండలి సభ్యులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. సంప్రదాయం ప్రకారం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను ఈవో అందించారు. మూషికమండపంలో వేదపండితులు వారిని ఆశీర్వదించారు. ప్రాంగణంలోని వీరాంజనేయస్వామి, నవగ్రహాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ పోతుగుంట గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు

Junior Inter
STUDY PLAN
Physics

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- ✪ Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- ✪ For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- ✪ Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- ✪ Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- ✪ For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}$ Nm^2 Kg^{-2}

2) $R = \frac{25}{3}$ J mol^{-1} k^{-1} = 2 Cal mol^{-1} k^{-1}

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant
$\sigma = 5.67 \times 10^{-8}$ Wm^{-2} K^{-4}

- ★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (items 1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

- ★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- ■ Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...



- ★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

- ★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

- ★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.
- ★ Plane angle (θ) = $\frac{\text{arc length}}{\text{radius}}$
- ★ Solid angle (Ω)
$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

- ★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)
- ★ In calculating the errors in series combination of two springs, use the formula

$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$
(obtained by differentiation).

(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

- ★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.
- ★ For an object which is speeding up,

$$\xrightarrow{\vec{V}} \qquad \xrightarrow{\vec{a}} \qquad \longrightarrow X$$

- ★ For an object which is slowing down

$$\xrightarrow{\vec{V}} \qquad \xleftarrow{\vec{a}} \qquad \longrightarrow X$$

- ★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.
- ★ In the formulae such as
$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

- ★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.
- ★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.
- ★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then


1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,
$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,
$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

- ★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration
$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.
- ★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).
2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).
3) GEM forces are field forces (forces which require no physical contact)

- ★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.
- ★ Non-conservative forces are friction, air resistance & viscous drag.
- ★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



- ★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.
- ★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.
- ★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

- ☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)
- ☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)
- ☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

ప్రతిభ

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**



అక్క బాటలో నడిచేద్దామా!




ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్ లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.

మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం... కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలు పెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!



కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశా్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!





టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఎవరు భిన్నం?

a

b

c


జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet	క	
2. Dream	క	
3. Elephant	క	
4. Eye	క	
5.Frog	క	
6. Stick	క	
7. Story	క	
8. Pen	క	

- కె.గోపాల పిళ్లై, సంతపేట



విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

ఎవరు భిన్నం?: a

జవాబులు: ఒకే ఒకటి: 1.కవి 2.కల 3.కరి 4.కన్ను 5.కప్ప 6.కర్ర 7.కథ 8.కలం


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

'విత్తన సంస్థ'పై మాజీల గురి

✷ ఇద్దరు నామినేషన్ల దాఖలు ✷ అధికార పార్టీలో.. ఐదుగురు పోటీ ✷ 'సీడ్స్'.. ఎన్నికల సందడి

రైతుల సేవయే లక్ష్యంగా ఏర్పాటైన.. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థలో ఎన్నికల సందడి జోరందుకుంది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 31వ తేదీ వరకు సమయం ఉంది. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాకు సంబంధించి కొత్త డైరెక్టర్‌గా ఎన్నికయ్యేందుకు.. మాజీలు తమదైన రీతిలో ప్రయత్నాలు ప్రారంభించారు. నామినేషన్ల దాఖలకు గడువు దగ్గర కావడంతో.. నిరభ్యంతర పత్రాల (నోడ్యూస్) కోసం వచ్చే ఆశావహులతో.. ఏపీసీడ్స్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఈ దఫా మాజీలే ఎక్కువగా ప్రయత్నాలు చేస్తుండటం గమనార్హం. ఎన్నికా.. ఏకగ్రీవమా అన్న విషయంలోనూ.. రైతుల్లో చర్చ కొనసాగుతోంది. నామినేషన్ల దాఖలకు వారం రోజుల కిందట అనుమతి వచ్చినా.. సోమవారం ఇద్దరు మాజీలు నామినేషన్లు వేసి బోణీ కొట్టడం విశేషం.

-న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ (ఏపీసీడ్స్) అధికారులందరూ.. డైరెక్టర్ ఎన్నికల్లో నిమగ్నమయ్యారు. వచ్చే నెల 22న నిర్వహించనున్న ఎన్నికల సంబంధించి నామినేషన్ల స్వీకరణ తంతు జరుగుతోంది. ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం 12 గంటల్లోపు అభ్యర్థులు వారి నామినేషన్లను విజయవాడలోని ఏపీసీడ్స్ ప్రధాన కార్యాలయంలో అందజేయాల్సి ఉంది. సమయం తక్కువగా ఉండటంతో ఎన్నికల బరిలో పోటీకి సిద్ధమయ్యే ఆశావహులందరూ విజయవాడకు పయనమవుతున్నారు. ప్రస్తుతం డైరెక్టర్ ఎన్నికకు సంబంధించి.. ఏపీసీడ్స్ మాజీ డైరెక్టర్లుగా ఉన్న.. దందోలు భక్తవత్సలరెడ్డి, మధుసూదన్‌రావు అలియాస్ చిట్టి ఇద్దరూ రెండేసి సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు.

'నిరభ్యంతర' ప్రయాస..

ఎన్నికల బరిలో పోటీ చేయదల్చిన అభ్యర్థులు ఏపీసీడ్స్‌కు సంబంధించి ఎలాంటి బకాయిలు ఉండి ఉడకూడదు. గోనె సంచుల విషయంలోనూ.. బకాయిలు ఉండకూడదు. ఇవన్నీ సక్రమంగా ఉంటేనే.. అభ్యర్థుల నామినేషన్ ఆమోదం పొందుతుంది. లేనిపక్షంలో తిరస్కరణకు గురయ్యే అవకాశముంది. అయితే.. ఇందుకు సంబంధించి బరిలో నిలవదల్చిన అభ్యర్థులు ముందుగా.. నిరంభ్యతర పత్రాన్ని (నోడ్యూస్) నామినేషన్ పత్రాలతో పాటు అందజేయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ పత్రాల కోసం ఆశావహులు ప్రయాసలు పడుతున్నారు. ఏపీసీడ్స్ కార్యాలయం చుట్టూ తిరిగి.. నిరభ్యంతర పత్రాలు పొందుతున్నారు. ఇప్పటివరకు తాజా మాజీ డైరెక్టర్ నీలకంఠారెడ్డి, మాజీ డైరెక్టర్లు మధుసూదన్‌రావు అలియాస్ చిట్టి, దందోలు భక్తవత్సలరెడ్డి, నీలకంఠారెడ్డి, కొత్తగా ఈశ్వర్‌రెడ్డి, కందాటి ప్రభాకర్‌రెడ్డి, వెంకటరామానాయుడు తదితర వాటాదారులు కూడా నిరభ్యంతర పత్రాలు తీసుకున్నట్లు సమాచారం.



విత్తనాభివృద్ధి సంస్థ ఆవరణలోని విత్తనశుద్ధి కర్మాగారం

మాజీల మధ్యనే.. పోటీ

ఏపీసీడ్స్ డైరెక్టర్ ఎన్నికకు సంబంధించి మాజీ డైరెక్టర్ల మధ్య ఎక్కువ పోటీ నెలకొంటోంది. ఇప్పటికే.. మాజీ డైరెక్టర్లు చెర్లోపల్లికి చెందిన మధుసూదన్ రావు అలియాస్ చిట్టి, దందోలు భక్తవత్సలరెడ్డి ఇద్దరూ నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటికే నిరభ్యంతర పత్రాలు పొందిన రైతులు కూడా బరిలో దిగేందుకు తమదైన రీతిలో ప్రయత్నాలు చేపడుతున్నారు. పేరుకు పార్టీలకు అతీతంగా నిర్వహించే ఈ ఎన్నికల్లో నాలగైదు ఎన్నికల నుంచి పరోక్షంగా పార్టీల ప్రమేయం, పార్టీ అధినేతల జోక్యంతో జరుగుతూ వస్తోంది. సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ ట్రస్టు భవనంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో.. ఏపీసీడ్స్ ఎన్నికకు సంబంధించి చర్చ జరిగింది. అధికార పార్టీ నుంచి ఈ దఫా.. తాజా మాజీ డైరెక్టర్ నీలకంఠారెడ్డితో పాటు చెలికం పాపిరెడ్డి, దందోలు భక్తవత్సలరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డిలు వారి ప్రయత్నాలు వాళ్లు చేసుకుంటుండటం గమనార్హం.

ఎన్నికా.. ఏకగ్రీవమా..?

రైతులకు సంబంధించిన ఎన్నికలు కావడంతో వీలైనంత వరకు పార్టీలకు అతీతంగా.. విత్తన సంస్థ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే వాళ్లకు కట్టబెట్టాలన్నది వివిధ పార్టీ అధినేతల వ్యూహం. ఈ నెల 31న మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆశావహులతో చర్చించే అవకాశముందని పలువురు రైతులు వెల్లడించారు. వీలైనంత మేర ఏకగ్రీవం చేసే దిశగా చూడటం, అనివార్యమైతే.. ఎన్నికలకు సిద్ధం అయ్యే విధంగా ఆశావహులు తమదైన రీతిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదీ ఏమైనా.. ఇప్పటి వరకు ఏపీసీడ్స్ ఎన్నికలు స్తబ్ధుగా ఉంటూ వచ్చినా.. ప్రస్తుతం నామినేషన్ల ఉపసంహరణ వరకు.. కాస్తంత వేడెక్కే అవకాశాలు కన్పిస్తున్నాయి.

లాడ్జిలో వ్యక్తి దారుణహత్య

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తమిళనాడుకు చెందిన కొందరు వ్యక్తులు నగరంలోని ఓ లాడ్జిలో ఘర్షణ పడి ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. తిరుపతి తూర్పు సబ్‌డివిజన్ డీఎస్పీ మునిరామయ్య తెలిపిన వివరాల మేరకు.. పెద్దకాపు లేఅవుట్ లోని ఓ ప్రైవేట్ లాడ్జిలో ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి ఆధారాలు పొందుపరచకుండా ఓ గదిని అద్దెకు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వీరు రాత్రి సమయంలో మద్యం, భోజనాలను రూమ్‌కు తీసుకొచ్చినట్లు తెలిపారు. రాత్రి ఏమైందో ఏమో..తెల్లవారి చూసేసరికి గదిలో భోజనం చిందరవందరగా పడింది, మద్యం సీసాలు పగిలినట్లు, రక్తపు మరకల మధ్యన ఓ వ్యక్తి హత్యకు గురై పడిఉన్నట్లు గుర్తించామని చెప్పారు. గదిలో పరిస్థితిని చూస్తే రాత్రి ఘర్షణ జరిగి హత్య జరిగినట్లు భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో గదిలో ఉన్న మిగిలిన ముగ్గరు వ్యక్తులు కనిపించకుండా పోవడంతో వారే ఈ వ్యక్తిని హతమార్చినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. తాగిన మైకంలో అతడి తలపై బలంగా కొట్టడంతో తలకు గాయమై ఉంటుందన్నారు. అయితే గాయానికి చనిపోకపోవడంతో నోరు మూయడం, లేక గొంతు నులిమి చంపడమో చేసి ఉంటేనే మృతిచెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. లాడ్జిలో వీరు మాట్లాడిన భాష, వ్యవహారశైలిని బట్టి తమిళనాడువాసులుగా గుర్తించామన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఈస్ట్ డీఎస్పీ

ఆధార్ కార్డు లభ్యం

మృతి చెందిన వ్యక్తి వద్ద తెలుగు ఉన్న ఆధార్ కార్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే దానిని బయటపెట్టడానికి పోలీసులు నిరాకరించారు. ఈ ఆధార్ కార్డు బయటపెడితే అసలు నేరస్థులు పారిపోయే అవకాశం ఉన్నందున వివరాలను గోప్యంగా ఉంచినట్లు డీఎస్పీ వివరించారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీమ్‌ను పిలిపించి వేలిముద్రలను సేకరించారు. డాగ్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలు నిర్వహించారు. త్వరలోనే నిందుతులను పట్టుకుంటామని, దీనిపై కేసు నమోదు చేసి పంచనామ నిమిత్తం మృతదేహాన్ని ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించినట్లు డీఎస్పీ వివరించారు.

మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యురాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

నివారణకు..

- ★ గుడ్ల సముదాయాలను ఏరివేయాలి.
- ★ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి.
- ★ ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
- ★ ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.
- ★ పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిఫైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, ఆర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ అక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు అశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారిండం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. **– న్యూస్‌టుడే, హొలహర్వి**

గరుడసేవ రోజు 2500 వాహనాలకు పార్కింగ్ వసతి

జేఈవో పోలా భాస్కర్

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గరుడసేవ రోజున తిరుమలకు వచ్చే సుమారు 2500 నాలుగు చక్రాల వాహనాలను తిరుపతిలో నిలిపేందుకు పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తితిదే తిరుపతి జేఈవో పోలా భాస్కర్ తెలిపారు. తిరుపతిలోని తితిదే పరిపాలనా భవనంలో సోమవారం జేఈవో పోలీస్, ఆర్టీసీ, తితిదే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ వాహనాల పార్కింగ్‌ను తిరుపతిలోని భారతీయ విద్యాభవన్ పాఠశాల మైదానం, దేవలోక్ ప్రాంగణంలో ఉంచేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. స్థలాభావం కారణంగా నాలుగు చక్రాల వాహనాలను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని, భక్తులకు తితిదేకి సహకరించాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ప్రాంతాల నుంచి అలిపిరి వరకు భక్తులను ఉచితంగా చేరవేస్తామని, అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. జూపార్క్ సమీపంలోని దేవలోక్ ప్రాంగణంలో 32ఎకరాల్లో, భారతీయ విద్యాభవన్ పాఠశాల మైదానంలో వాహనాల పార్కింగ్ కోసం ఇంజినీరింగ్ పనులు చేపట్టామన్నారు. పార్కింగ్ ప్రదేశాల వద్ద పారిశుద్ధ్యం, అన్నప్రసాదాలు, తాగునీరు, వైద్య సౌకర్యాలు, సూచిక బోర్డులు, లైటింగ్, సమాచార కేంద్రాలు తదితర ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. సీవీఎస్‌వో ఎ.రవికృష్ణ మాట్లాడుతూ భక్తులు ఆర్టీసీ బస్సులోనే తిరుమల, తిరుపతి మధ్య రాకపోకలు సాగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, తితిదే చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, అదనపు సీవీఎస్‌వో శివకుమార్‌రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం నాగశివుడు, తితిదే ట్రాన్స్‌పోర్ట్ జీఎం శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమావేశమైన జేఈవో పోలా భాస్కర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గల్లా రామచంద్రనాయుడు, వేదికపై ప్రముఖులు

నాణ్యత అలవాటుగా మారాలి

మంగళం (తిరుపతి), రేణిగుంట, న్యూస్‌టుడే: భారతదేశం నుంచి విదేశాలు నేర్చుకుని, మనల్ని అనుసరించే స్థాయికి పరిశ్రమలు ఎదగాలని అమరరాజా ఇండస్ట్రీస్ ఛైర్మన్ గల్లా రామచంద్రనాయుడు అన్నారు. తిరుపతి నగర పరిధి అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ 3వ జాతీయ సదస్సు అమరరాజా ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు నాణ్యత ప్రమాణాలను పాటించకపోతే వాటి మనుగడే కష్టమవుతుందన్నారు. నాణ్యతఅనేది వ్యాపారాంశం మాత్రమే కాకుండా, అలవాటుగా మారితే ఏసంస్థకైనా ఎక్కువకాలం ఈ రంగంలో రాణించడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత అనేది విద్యాసంస్థల నుంచే ప్రారంభమవ్వాలని, అప్పుడే భవిష్యత్తు పారిశ్రామిక వేత్తలుగా మారేవారు నాణ్యతను అనుసరిస్తారన్నారు. శ్రీసిటీ డేనియల్ కంపెనీ సంయుక్త డైరెక్టర్ గౌరి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ బాగుందని, దీన్ని సద్వినియోగం చేసుకుని తమను తాము నిరూపించుకోవాల్సిన బాధ్యత కంపెనీలపై ఉందన్నారు. 30 ఏళ్లనాటి పరిస్థితులు ఇప్పుడు లేవని, క్వాలిటీ లేనిదే ఏకంపెనీకూడా ముందుకు వెళ్లలేదన్నారు. కార్యక్రమంలో అమరరాజా ఇండస్ట్రీస్ ప్రతినిధులు విజయనాయుడు, జగన్‌మోహన్, కళాశాల ప్రిన్సిపల్ నాధమునిరెడ్డి, వైస్ ఛైర్మన్ ఎల్లారెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ తదితరులు

పెద్దలకే ప్రభుత్వ పథకాలు

మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

పూతలపట్టు, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పేదలదరికి చేరడం లేదు.. పెద్దోళ్ల నోట్లోకి వెళ్లిపోతున్నాయని మాజీ కేంద్ర మంత్రి, తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. సోమవారం ఆయన పలువురు దళితులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం దళితుల ఐక్యతపై కోలాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై ప్లకార్డులు పట్టుకొని నిరసనలు తెలిపారు. ప్రతి కుటుంబానికి ఉద్యోగవకాశాలు కల్పించాలి. నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 30కేజీల బియ్యం ఇవ్వాలి. ఆహారభద్రతా చట్టాన్ని అమలు చేయాలి. అర్హులైన వారికి పక్కాగృహాలు మంజూరు చేయాలి. ఉపాధి హామీ పథకంలోని అవినీతిని అరికట్టాలి. నిరుద్యోగ భృతి కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చడం లేదన్నారు. తెదేపా, వైకాపాలు రాష్ట్రానికి పట్టిన చీడ పురుగులు అన్నారు. నంద్యాల ఎన్నికల్లో వైకాపా ఓటుకు రూ.1000 ఇస్తే అధికారంలో ఉన్న తెదేపా రూ.2వేలు ఇచ్చి గెలుపొందిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి నేడు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్నారు. రైతులు, పాడిరైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న పాల డెయిరీ, చక్కెర కర్మాగారాలను మూసివేయడం, ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటు పరం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మన హక్కులను మనం కాపాడుకోవాలంటే దళితులంతా ఏకమై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్, యువజన కాంగ్రెస్ జిల్లా కో-ఆర్డినేటర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సచివాలయంలో..

ఎకో-ఫ్రెండ్లీ మరుగుదొడ్లు

జిల్లా సచివాలయంలో స్వచ్ఛతపై పాలనాధికారి ప్రత్యేకంగా దృష్టి సారించారు. మరుగుదొడ్ల సమస్యను తీర్చేందుకు పర్యావరణానికి హాని కలిగించని (ఎకో-ఫ్రెండ్లీ) మరుగుదొడ్లను సిద్ధం చేస్తున్నారు. హైదరాబాదులో తయారైన ఈ మరుగుదొడ్లను జిల్లా సచివాలయంలో ఏర్పాటు చేస్తున్నారు. నాణ్యమైన కాంక్రీటుతో తయారుచేసిన ఈ మరుగుదొడ్లలో నీటి వినియోగం చాలా తక్కువగా ఉంటుందని, నిర్వహణ సులభమని తయారీసంస్థ ప్రతినిధులు తెలిపారు. జిల్లా సచివాలయంలో నాలుగింటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 32 టన్నుల బరువుంటే ఒక్కో నిర్మాణంలో నాలుగు మరుగుదొడ్లు ఉంటాయి. ఇందులో రెండు సంప్రదాయ, మరో రెండు విదేశీతరహా మరుగుదొడ్లు. వీటిని ఒకచోట నుంచి మరోచోటికి క్రేన్‌ల సాయంతో తరలించే వీలుంది.

-న్యూస్‌టుడే(జిల్లా సచివాలయం), చిత్తూరు



జిల్లా సచివాలయంలో ఏర్పాటుచేయనున్న మరుగుదొడ్లు



డీఎస్పీ రాంకుమార్‌ను సన్మానిస్తున్న మంత్రి అమర్‌నాథరెడ్డి. చిత్రంలో పాలనాధికారి ప్రద్యుమ్న, ఎస్పీ రాజశేఖర్‌బాబు, తదితరులు

రాంకుమార్ విజయం దేశానికి గర్వకారణం: మంత్రి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే : అంతర్జాతీయ పోలీసు క్రీడల్లో బంగారుపతకం సాధించిన డీఎస్పీ రాంకుమార్ విజయం దేశానికి గర్వకారణమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథరెడ్డి తెలిపారు. స్థానిక ఎస్టేట్ సమీపంలోని ఆర్ఎల్ కన్వెన్షన్ హాలులో సోమవారం రాంకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవించేందుకు క్రీడల్లో పాల్గొనడాన్ని అలవాటుచేసుకోవాలని, క్రీడల్లో రాణించడం ద్వారా సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. పోలీసులు విధి నిర్వహణతోపాటు క్రీడల్లో రాణించడంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి, జిల్లాపాలనాధికారి ప్రద్యుమ్న, జేసీ గిరీష, జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు, ఎమ్మెల్యే సత్యప్రభ, అడిషనల్ ఎస్పీ రాధిక, తెదేపా జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి చేరుకున్న ఐసీఏఆర్ బృందం

పశువైద్య కళాశాలలో పరిశీలన

తిరుపతి(పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) బృందం సోమవారం చేరుకుంది. రాజస్థాన్ పశువైద్య విశ్వవిద్యాలయ మాజీ ఉప కులపతి డాక్టర్ గాలెట్ అధ్యక్షతన డాక్టర్ రిషేంద్ర వర్మ, డాక్టర్ ఏకే సింగ్, డాక్టర్ జి. వెంకటేశ్వర్లులతో కూడిన పశువైద్య రంగ నిపుణుల బృందం పశువైద్య విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. రాష్ట్రంలో పాడి రైతులకు, పాడి పరిశ్రమకు పశువైద్య విశ్వవిద్యాలయం చేస్తున్న సేవల గురించి పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ వై.హరిబాబుతో సమావేశమై తెలుసుకున్నారు. రాష్ట్రంలోని పశువైద్య కళాశాలల వివరాలు, విద్యార్థుల సంఖ్య, విద్యావిషయక(అకడమిక్) ప్రణాళిక, పరీక్షా విధానాలు, పరిశోధన కేంద్రాలు, పరిశోధక ప్రాజెక్టులు, విస్తరణ కార్యక్రమాలు, బడ్జెట్ లాంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజెప్పారు. ఇదే సమావేశంలో తిరుపతి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఈశ్వరప్రసాద్, డెయిరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వై.కోటిలింగారెడ్డి వారి కళాశాలలో ఉన్న విద్యార్థుల మౌలిక సౌకర్యాలు, వసతి, ప్రయోగశాలలు తదితర అంశాలపై బృంద సభ్యులకు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు కళాశాల గ్రంధాలయం, వసతిగృహాలు, క్రీడా ప్రాంగణాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తిరుపతిలోని పశువైద్య విశ్వవిద్యాలయానికి అయిదేళ్ల ఐసీఏఆర్ గుర్తింపు కాలం ముగియడంతో గుర్తింపు ఇచ్చేందుకు విశ్వవిద్యాలయానికి ఉన్న అర్హతలను పరిశీలించేందుకు ఐసీఏఆర్ నుంచి ఈ బృందం వచ్చినట్లు పశువైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ వై.హరిబాబు తెలిపారు. ఈ కమిటీ తిరుపతితో బాటు రాష్ట్రంలోని అన్ని పశువైద్య కళాశాలలు, డెయిరీ టెక్నాలజీ కళాశాల, మత్స్య కళాశాలలను, పరిశోధన స్థానాలను పరిశీలించి నివేదిక సమర్పించనున్నట్లు ఆయన వివరించారు.



విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమైన ఐసీఏఆర్ బృందం